ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
18.7.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 43 | పేజీలు : 15 Pages : 15 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana






అసత్య ఆరోపణలకు
## మూల్యం తప్పదు
క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా
సీఎం రేవంత్‌కు కేటీఆర్ ఘాటు హెచ్చరిక
03

## కేంద్ర మంత్రి బండికి సిట్ నోటీసులు

02
24న విచారణకు రావాలని పిలుపు
ఫోన్ ట్యాపింగ్‌పై వివరాలు ఇస్తా: బండి



# త్వరలో విలన్ల అరెస్టు!
అన్ని కేసులపై పక్కా విచారణ

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషమే
ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా

- పక్క రాష్ట్ర సీఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మిడిహట్టికోసం మహా సీఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలు కాదు.. ప్రణాళికతో రావాలి
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, జూలై 17:** కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పద జాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు.
మిగతా 2 లో

సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు
## అనుమతివ్వండి
- మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి
- కేంద్రమంత్రిని కోరిన రేవంత్
02



పునరుత్పాదక ఇంధనాలపై
## సహకారం
- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టుల భూ సేకరణకు మద్దతు
- సీఎంకు కిషన్ రెడ్డి లేఖ
03




## గాంధీ ఆస్పత్రిలో కాలం చెల్లిన మందులు
- అధికారుల తీరుపై మండిపడ్డ హెచ్ఆర్సీ
02




స్వచ్ఛ షహర్‌గా
## హైదరాబాద్
కేంద్రమంత్రి నుంచి అవార్డు స్వీకరణ

**న్యూఢిల్లీ, జూలై 17:** తెలంగాణలోనే స్వచ్ఛ షహర్‌గా హైదరాబాద్ ఎంపిక య్యింది. గురువారం న్యూఢిల్లీలోనీ విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పురపాలక పట్టణాభివృద్ధి కార్యదర్శి డా కె ఇలాంబరితి, కమిషనర్ ఆర్‌వి కర్ణన్ స్వీకరించారు.



ఇంజనీరింగ్ కాలేజీల్లో
## మేనేజ్‌మెంట్ కోటా
19 నుంచి అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదల
02



లక్ష్మీపూర్ గురుకులంలో
## ఫుడ్ పాయిజన్



40 మంది విద్యార్థులకు అస్వస్థత
05
తెల్లవారుజామున తొలుత ఇద్దరు.. తర్వాత ముగ్గురు ఆసుపత్రికి తరలింపు
'ఫుడ్ పాయిజన్' విషయం బయటకు పొక్కకుండా కప్పిపుచ్చే యత్నం

## రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు
03
- బిఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు
- కెటిఆర్‌పై చిల్లర విమర్శలు మానాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు





## దొంగ ఓటర్లను గుర్తిస్తారు
పహల్గాం ఉగ్రవాదులను మాత్రం కనిపెట్టరు: ఓవైసీ
02

ఉనికి చాటుకునేందుకు
## హరీష్ యత్నం
03



- ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు
- ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కేంద్ర మంత్రి బండికి సిట్ నోటీసులు



**హైదరాబాద్, జూలై 17:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈ నెల 24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ ల స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేశారు. కాగా.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

### ఫోన్ ట్యాపింగ్‌పై వివరాలు ఇస్తా: బండి

మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి నోటీ-సులు వచ్చాయి. నాతో పాటు- నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తానని బండి సంజయ్ అన్నారు.

# హైకోర్టులో రేవంత్ రెడ్డికి ఊరట

### గచ్చిబౌలి పీఎస్ కేసు కొట్టివేత

**హైదరాబాద్, జూలై 17:** తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారం ఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

# గాంధీ ఆస్పత్రిలో కాలం చెల్లిన మందులు

**హైదరాబాద్, జూలై 17:** హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో గడువు ముగిసిన హెప-టైటిస్-బి వ్యాక్సిన్‌లను నిర్లక్ష్యంగా ఇవ్వడం పై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ బాధితుడు హెచ్‌ఆర్సీని ఆశ్రయించాడు.. ఇదే అంశం పై గతంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటో కేసు సైతం నమోదు చేసింది.. ఈ తాజా అంశంపై విచారించిన హెచ్‌ఆర్సీ .. బాధితుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించడం సరికాదని అసహనం వ్యక్తం చేసింది. ఆసుపత్రి సూపరిండెంట్‌తో పాటు- బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. ఈ అంశంలో కాలం చెల్లిన వ్యాక్సిన్ ఇచ్చిన ప్రతి బాధితునికి రూ. 1,25,000/ చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించింది. మందుల సేకరణ.. నిర్వహణ పక్రియలో తగిన జాగ్రత్తలు.. చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కమిషన్ సూచించింది. ఈ సిఫార్సులు రెండు నెలల్లోపు అమలు చేయాలని కమిషన్ ఆదేశించింది.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, జూలై 17:** రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బీబీ నగర్, సదాశివపేట, జడ్చర్లలో సోదాలు జరిగాయి. బీబీనగర్‌లో లెక్క చూపని రూ. 61,430 నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ.. 12 మంది ఏజెంట్లను గుర్తించింది. జడ్చర్లలో రూ. 30,900, సదాశివపేటలో రూ. 5,500 నగదును స్వాధీనం చేసుకుంది. జారీ చేయాల్సిన భారీగా రిజిస్ట్రేషన్ దస్త్రాలను సిబ్బంది తమ వద్దే ఉంచుకున్నట్లు- ఏసీబీ నిర్ధరించింది. కార్యాలయాల్లో సీసీ కెమెరాలు లేనట్టు- గుర్తించింది. ఏజెంట్ల ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎసిబి రంగంలోకి దిగింది.

# ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా

**హైదరాబాద్, జూలై 17:** తెలంగాణ ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. ప్రైవేట్ కాలేజీల్లో 2025-26గానూ ఉన్నత విద్యామండలి ఈ షెడ్యూల్ విడుదల చేయగా.. జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు. ఎప్‌సెట్, సీసీబీ, జోసా షెడ్యూల్‌కు అనుగుణంగా దీనిని రూపొందించారు. అప్లికేషన్లతో పాటు ఇతర వివరాల కోసం అధికార వెబ్‌సైట్ ను సంప్రదించాలని ఉన్నత విద్యామండలి సూచించింది. దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా కళాశాలలో సమర్పించవచ్చు. అభ్యర్థులు కళాశాల మేనేజ్‌మెంట్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ లేదా పేమెంట్ గేట్‌వే ద్వారా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ కళాశాలలకు దరఖాస్తు చేయాలనుకుంటే, ప్రతి కళాశాలకు ప్రత్యేకంగా దరఖాస్తు, రుసుము చెల్లించాలి. అర్హత పరీక్షలో 50శాతం మార్కులు లేదా 10 పాయింట్ల స్కేల్‌పై 5 ఈఏఆ సాధించిన కఒ లేదా కఒ స్పాన్సర్డ్ అభ్యర్థులను భర్తీ చేయవచ్చు. వీరికి సీట్లలో 15శాతం వరకు అవకాశం కల్పించారు. ఎన్‌ఆర్‌ఐ కోటాలో ఖాళీగా ఉన్న సీట్లను నిట్ మెయిన్స్ ఆల్ ఇండియా ర్యాంక్ పొందిన అభ్యర్థులతో భర్తీ చేయాలి. వీరు అర్హత పరీక్షలో 45శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలి. పైన పేర్కొన్న కేటగిరీల తర్వాత మిగిలిన సీట్లను అర్హత సాధించిన అభ్యర్థులతో మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. ఇంకా సీట్లు- ఖాళీగా ఉంటే, అర్హత పరీక్షలో 45శాతం రిజర్వ్డ్ కేటగిరీల అభ్యర్థులకు 40శాతం మార్కులు సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలి.

# త్వరలో విలన్ల అరెస్టు!



మొదటి పేజీ తరువాయి

ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్ ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాం హౌస్‌కు వెళ్లాలా? అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి? హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తి నివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటున్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయట పెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరించానన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు అనుమతివ్వండి

### మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

### కేంద్రమంత్రిని కోరిన రేవంత్



**న్యూఢిల్లీ, జూలై 17:** తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబులతో కలసి ఆయన కేంద్రమంత్రిని కలిసారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దీంతోపాటు కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ. 2,677 కోట్లు), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ. 2 వేల కోట్లు-), డోర్నకల్ - గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ. 6,512 కోట్లు), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ. 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురామరెడ్డి, సురేశ్ షెట్కార్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్‌అండ్‌బీ కార్యదర్శి వికాస్ రాజ్, డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా ఈ భేటీలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు దోహదపడతాయని సీఎం అభిప్రాయపడ్డారు.

# దొంగ ఓటర్లను గుర్తిస్తారు

### పహల్గాం ఉగ్రవాదులను మాత్రం కనిపెట్టరు: ఓవైసీ

**కామారెడ్డి, జూలై 17:** ఏఐఎంఐఎం అధ్యక్షుడు, పార్లమెంటరీ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి ఘటనపై మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణలోని బోధన్ పట్టణంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. కేంద్ర ఎన్నికల సంఘం బీహార్ ఓటర్ల జాబితాలో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, నేపాలీలు ఉన్నట్టు- గుర్తించగలిగినప్పుడు.. పహల్గాంలో 26 మంది హిందూ పర్యాటకులను దారుణంగా హత్య చేసిన ఉగ్రవాదుల్ని ఎలా కనుగొనలేకపోయారని ప్రశ్నించారు. బీహార్ లో విదేశీయులను గుర్తించగలుగుతారు.. కానీ, పహల్గాంలోకి ఉగ్రవాదులు ఎలా చొరబడ్డారు అనే దానిపై మాత్రం విచారణ ఉండదు. మీరు నిద్రపోతున్నారా..? మీ పరిపాలన కళ్లు మూసుకుని కూర్చున్నదా..? అని ఒవైసీ ప్రశ్నించారు. పహల్గాం దాడిపై దేశవ్యాప్తంగా జరిగిన



'ఆపరేషన్ సిందూర్' లో భాగంగా.. ప్రతినిధుల బృందంలో సభ్యుడిగా ఉన్న ఒవైసీ, ఈ ఆపరేషన్‌ను నిలిపి వేయకూడదని.. నలుగురు ఉగ్రవాదుల్ని గుర్తించే వరకూ ఆపరేషన్ కొనసాగాలని కోరారు. ప్రభుత్వం సమాధానం చెప్పే వరకూ తాను ఇలాంటి కఠిన ప్రశ్నలు అడగడం మాననని హెచ్చరించారు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాపై కూడా విమర్శలు గుప్పించారు. జూలైలో మీరు మీ తప్పును ఒప్పుకుంటున్నారు. ఇది సెక్యూరిటీ ఫెయిల్యూర్ అని చెబుతున్నారని మాకు తెలుసు. కానీ, దానికి పూర్తి బాధ్యత తీసుకుంటున్నారని చెప్పినట్టే సరిపోదు.. చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడిలో 26 మంది హిందూ పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఒవైసీ తీవ్రంగా తీసుకున్నారు. ఈ దాడిపై సమగ్ర విచారణ, దోషుల పట్ల కఠిన చర్యలు, భద్రతా లోపాలపై స్పష్టమైన సమాధానాలు ప్రభుత్వంతో అడుగుతానని స్పష్టం చేశారు.

# పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణకు మద్దతు
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, జూలై 17:** పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

- బిఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు
- కెటిఆర్‌పై చిల్లర విమర్శలు మానాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, జూలై 17:** రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన, సునీత లక్ష్మారెడ్డి పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే మా కేటీఆర్‌కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టు-కో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు, కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటు-న్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటు-న్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీ-ఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించు లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్‌ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు- రేవంత్ రెడ్డికే ఉన్నది, మా కేటీఆర్‌కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటు-న్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు. మా పైన ఇంటిలిజెన్స్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి నిఘా పెడుతున్నాడు, మాకేం కాదు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను రోజూ ట్యాప్ చేస్తున్నాడు. మా వెనుక ఇంటలిజెన్స్ వాళ్ళను పెట్టి ఎక్కడ అంటే అక్కడ తిప్పుతున్నారు. మా చుట్టూ నిఘా పెట్టారు. మా అందరి ఫోన్స్ ట్యాప్ అవుతున్నవి. విలేకరుల ఫోన్ ట్యాప్ చేస్తున్నారా. నా తో విలేకరులు మాట్లాడేది ఎలా తెలుస్తుందని అన్నారు.





# సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

## ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు

**హైదరాబాద్,జూలై17 :** తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.





# ఉనికి చాటుకునేందుకు హరీష్‌రావు యత్నం

## పసలేని వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు

## అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ

**హైదరాబాద్, జూలై 17:** హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

# అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు

## క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ ఘాటు హెచ్చరిక



**హైదరాబాద్, జూలై 17:** తనపై అసత్య ఆరోపణలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

# హెచ్‌సీఏ అక్రమాల వెనక కేటీఆర్, కవిత

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ




**హైదరాబాద్, జూలై 17:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో తలదూర్చడంతో అధికారులు ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్‌లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు- హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

# బీఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

## సిట్ ముందు వాంఙ్మూలం ఇచ్చిన తీన్మార్ మల్లన



**హైదరాబాద్, జూలై 17:** బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో మా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజల అభీష్టానికి మద్దతుగా పోరాడుతున్నాననే నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసుకోవడానికి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్‌కి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

# శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్, జూలై 17:** ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. ఓంఎసీకి అక్రమంగా మైనింగ్ లీజు అప్పగించారని అన్నారు. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చొరవతీసుకున్నారని కోర్టుకు వివరించారు. పలు దరఖాస్తులు వచ్చినా ఓఎంసీకి లీజు వచ్చేలా చూశారని తెలిపారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారనడానికి ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాతే సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. సబిత, కృపానందం కేసును తనకు అన్వయించుకోవడం సరికాదని.. శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..





సంపాదకీయం

# హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా, సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చిపోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

# బలూచి లిబరేషన్ దాడులు

- 27మంది సైనికుల హతం



**ఇస్లామాబాద్, జూలై 17:** బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు. వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బీఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు-చేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు- బీఎల్ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు- చెప్పింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్ఏ దళ సభ్యులు చనిపోయినట్లు- వచ్చిన వార్తలను ఖండించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. ఈ క్రమంలో వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. బీఎల్ఏ చేసిన మొత్తం దాడుల్లో 700 మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు- బీఎల్ఏ చెబుతోంది. ఈ క్రమంలో 133 వాహనాలను లక్ష్యంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు- ఈ ఏడాది మొత్తం 45 వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి.

# నర్స్ నిమిష ప్రియ కేసు సున్నితాంశం

- ప్రభుత్వం చేయగలిగిన ప్రయత్నం చేస్తోంది
- విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్



**న్యూఢిల్లీ, జూలై 17:** యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది. విషయంలో భారత్ చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేస్తోందని, ఆమెను రక్షించే అవకాశాలను పరిశీలిస్తున్నామని, అయితే ఇది సున్నితమైన అంశమని తాజాగా విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్పందించారు. ఈ కేసులో అన్ని రకాలుగా సాధ్యమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఆమె కుటుంబం కోసం ఒక న్యాయవాదిని నియమించాం. కేసు పురోగతి వంటి వివరాలు తెలుసుకునేందుకు దౌత్యపరంగా సహకరిస్తున్నాం. అలాగే ఈ సమస్యను పరిష్కారం చూపేలా స్థానిక అధికారులు, కుటుంబ సభ్యులతో తరచూ సంప్రదింపులు చేస్తున్నాం అని జైశ్వాల్ వెల్లడించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా ఇటీవల మరణశిక్ష వాయిదాపడిన అంశాన్ని ప్రస్తావించారు. ఇక కేసు విషయమై కొన్ని మిత్రదేశాలతో టచ్‌లో ఉన్నామని చెప్పారు. యెమెన్ జాతీయుడి హత్యకేసులో నిమిషకు మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. అది జులై 16న అమలు కావాల్సిఉండగా.. భారత ప్రభుత్వ ప్రయత్నాలతో తాత్కాలికంగా వాయిదాపడింది. నిమిష, బాధిత కుటుంబాలు పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించు కునేందుకు మరింత సమయం ఇవ్వాలని గత కొన్ని రోజులుగా యెమెన్ ప్రభుత్వాన్ని భారత్ కోరుతోంది. ఈ విషయంలో స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతరం జరిపిన సంప్రదింపులు ఫలించాయని ఇటీవల మన ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే.. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8. 6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. ఈ క్షమాధనాన్ని తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరుపుతున్నారు. మరోపక్క.. మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం మాత్రం ఆమెకు శిక్ష పడాల్సిందేనని పట్టు-బడుతోంది. మధ్యవర్తిత్వం, సయోధ్య కోసం ప్రస్తుతం జరుగుతోన్న ప్రయత్నాలు కొత్తవేమీ కావు. మాకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. డబ్బుతో మనిషి ప్రాణానికి వెలకట్టలేం. మాకు న్యాయం దక్కాల్సిందేనని అర్థం వచ్చేలా పోస్టులో మెహది సోదరుడు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

# కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

## ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ, జూలై 17:** భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ- గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జామంథన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ- శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరఫున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్‌లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు- చేయాలని అభిప్రాయపడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టు-బడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.





# భూమి కుంభకోణం కేసు

## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్

**న్యూఢిల్లీ, జూలై 17:** కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపూర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జషీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వరద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హుడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు. 2012లో అశోక్ ఖేమ్కా అనే అధికారి ఆ ల్యాండ్ ముటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది. ఈ క్రమంలో రాబర్ట్ వాద్రాపై షికోపూర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయన్ను పలుమార్లు దర్యాప్తు సంస్థ విచారణకు పిలిపించి.. ప్రశ్నించింది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో వాద్రా పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. ఆయనతోపాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును దీనిలో ప్రస్తావించారు. దీనిలో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి. మరోవైపు వాద్రా కుటుంబం మాత్రం మొదటి నుంచి ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేస్తూ వచ్చింది. కేసును ధైర్యంగా ఎదుర్కొంటానని ఒక సందర్భంలో రాబర్ట్ వాద్రా స్వయంగా వెల్లడించారు. తాను గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారన్నారు. అదే తాను భాజపాలో చేరి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని నాడు పేర్కొన్నారు.

# తిరుమలలో చిరుతల సంచారం

**తిరుమల,జూలై17 :** కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులుల సంచారం భయాందోళనలకు గురి చేస్తున్నాయి. తాజాగా మరోసారి అలిపిరి జూ పార్క్‌కు సమీపంలోనే చిరుత సంచరించింది. గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఫారెస్ట్ విభాగం ఏర్పాటు చేసిన ఇనుపకంచెను దాటి జూపార్క్ రోడ్డుపైకి వచ్చింది. అక్కడి నుంచి ఓ ప్రైవేటు కంటి ఆసుపత్రి వరకు చేరుకుంది. చిరుత పులిని చూసిన భక్తులంతా భయంతో పరుగులు పెట్టారు. పలువురు భక్తులు తమ సెల్‌ఫోన్లలో చిరుత పులిని వీడియో తీశారు. పలువురు భక్తులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దాంతో వారు అక్కడికి చేరుకొని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుత సంచారం అక్కడ ఉన్న సీసీకెమెరాల్లో రికార్డయినట్లు తెలుస్తున్నది.





# లక్ష్మీపూర్ గురుకులంలో ఫుడ్ పాయిజన్

**40 మంది విద్యార్థులకు అస్వస్థత**

**తెల్లవారుజామున తొలుత ఇద్దరు.. తర్వాత ముగ్గురు ఆసుపత్రికి తరలింపు**

**'ఫుడ్ పాయిజన్' విషయం బయటకు పొక్కకుండా కప్పిపుచ్చే యత్నం**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆసుపత్రి సందర్శన**

**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లాలో మరో గురుకుల పాఠశాలలో మళ్లీ కలకలం రేగింది. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకులంలో 'ఫుడ్ పాయిజన్' అయ్యింది. దీంతో 12ఏళ్ల లోపున్న 40 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. బుధవారం సాయంత్రం జరిగిన బోనాల వేడుకల కార్యక్రమంలో బలిచ్చిన గొర్రె, మేకల మాంసంతో వండిన 'నాన్-వెజ్' ఆహారంతో 'ఫుడ్ పాయిజన్' జరిగినట్టు సమాచారం. ఈ క్రమంలో అమ్మాయిలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇందులో ఐదుగురు పిల్లల పరిస్థితి వాంతులు, విరేచనాలతో జగిత్యాల మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి పీడియాట్రిక్ వార్డులో అడ్మిట్ చేశారు. గురువారం ఉదయం 3 గంటలకు ఇద్దరు విద్యార్థులు, 11 గంటల తర్వాత మిగిలిన ముగ్గురు విద్యార్థులను అడ్మిట్ చేశారు.

## గుట్టుచప్పుడు కాకుండా..

ఒక ఐదారుగురు 12సంవత్సరాల లోపు పిల్లలకు మాత్రమే మాతా శిశు సంరక్షణ కేంద్రంలో చికిత్స అందిస్తున్నారు. మిగతా 40 మంది పిల్లలందరి వయసు 12 సంవత్సరాల కంటే ఎక్కువగా ఉండటం వల్ల పరిస్థితిని కప్పిపుచ్చుకోవడానికి వారికి మహాత్మ జ్యోతిబాపూలే గురుకులం వద్దనే వైద్య శిబిరం నిర్వహించడం విశేషం. వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారంతా సురక్షితంగా ఉన్నారని భావించిన తర్వాత పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఇప్పుడు ఉన్న ఐదుగురు విద్యార్థినిలతో పాటు ఉపాధ్యాయ బృందం మరియు వారి తల్లిదండ్రులు కూడా హాస్పిటల్‌లో ఉన్నారు.ప్రస్తుతం వారి ఆరోగ్యం కుదుటగానే వైద్యులు సూచిస్తున్నారు.

## కలెక్టర్ సత్యప్రసాద్ ఆగ్రహం

జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ హుటాహుటిన బయలుదేరి అక్కడి పరిస్థితికి కారణమైన డాక్టర్, హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాన్ని, వంటకు సంబంధించిన ఇన్‌చార్జిని అడిగి తెలుసుకున్నారు. బుధవారం వండిన చికెన్‌లో మసాలాలు అధికంగా ఉండటం వల్ల మాత్రమే విద్యార్థులకు వాంతులు, విరేచనాలు అయిందని చెప్పారు. అయితే, ఆషాఢ బోనాల జాతర సందర్భంగా బలిచ్చిన తర్వాత వండిన ఆ మాంసం కూర తిన్నంకనే 'ఫుడ్ పాయిజన్' అయిందన్న విషయం దాచి 'చికెన్'లో మసాలాలు ఎక్కువైయ్యాయని, అందుకే అస్వస్థతకు గురైనట్టు పేర్కొనడం వెనుక కలెక్టర్ సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

## విద్యార్థినుల ఆరోగ్యంపై పరిశీలన

జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న కలెక్టర్ సత్యప్రసాద్ మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడిన అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి ఎలాంటి అపాయం లేదని, ఆరోగ్యంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్‌కుమార్, సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ రావు తదితరులు ఉన్నారు.కాగా..జిల్లాలో పెద్దాపుర్ గురుకులంలో వరుసగా విద్యార్థులు చనిపోవడం.. అస్వస్థతకు గురవడం ఓవైపు ఆందోళన చెందుతోంటే..ఆ సంఘటనను మరిచిపోకముందే మరోసారి 'పూలే గురుకులంలో' ఏకంగా 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం చర్చానీయాంశమైంది.అసలు గురుకుల పాఠశాలలో ఏం జరుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.












# రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**నేటి సాక్షి, కాగజ్‌నగర్:** నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి విద్యుత్, రోడ్లు భవనాలు, హౌసింగ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, తహశీల్దార్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. బోరిగం గ్రామ శివారులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించి మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదల ఇండ్లలో లబ్ధిదారులకు అవసరమైన వసతులను పూర్తి స్థాయిలో కల్పించాలని తెలిపారు. మొత్తం 12 బ్లాక్‌లలో 228 రెండు పడక గదుల ఇండ్లను నిర్మించడం జరిగిందని, ఇంకా మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ తాగునీరు, పెయింటింగ్, కిటికీలు, తలుపులు, అంతర్గత రహదారుల నిర్మాణాలు ఇతర పనులను త్వరగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, మండల తహసీల్దార్ మధుకర్, రోడ్లు, భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంస్మరణ సభ కరపత్రాల ఆవిష్కరణ

**నేటి సాక్షి, జైనూర్:** ఈనెల 27న ఉట్నూర్ మండలంలోని హెచ్‌కేజీఎన్ మినీ ఫంక్షన్ హాల్‌లో విప్లవ రథసారథులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమేల నాగిరెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు కూటికె శంకర్. సిడం దార్మ్మలు తెలిపారు. గురువారం జైనూర్ మండలంలో సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి జూలై మాసంలోనే అమరులయ్యారని తెలిపారు. వీరు తమ రాజకీయ జీవితాన్ని విద్యార్థి దశ నుంచి ప్రారంభించారని, నాలుగు దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నిర్బంధాలను ఎదుర్కొంటూ తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో ముందు వరుసలో ఉండి భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాటాలు చేశారన్నారు. ఈ సభకు కార్మికులు, కర్షకులు, మేధావులు, విప్లవ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు గేడం జంగు, మేస్రం జంగు, రైతుతులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

**నేటి సాక్షి, బెజ్జూర్:** మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన లెండుగూరి భీంరావు (55) అనే వ్యక్తి గురువారం తన పత్తి చేనులో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సర్తాజ్ పాషా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి భార్య విమల గత ఆరేళ్ల క్రితం మరణించగా, అప్పటినుంచి భీంరావ్ మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో తరచూ చనిపోతా అంటూ బెదిరించేవాడని అన్నారు. ఈ క్రమంలో మద్యం మత్తులో తన పత్తి చేనులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పత్తి చేల వైపు వెళ్లిన రైతులు గమనించి సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు. మృతుడి కుమారుడు అశ్విక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## కోడిగుడ్లు సరఫరా కోసం టెండర్ల స్వీకరణ

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**నేటి సాక్షి, ఆసిఫాబాద్ టౌన్:** జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు అగ్మార్క్ నియమాల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేసేందుకు ఆసక్తి గల పౌల్ట్రీ ఫారం నిర్వాహకుల నుంచి టెండర్లు స్వీకరిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు రూ.10వేలు, ఈఎండీ (1శాతం టెండర్ విలువ పైన) జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి - కొమురం భీం ఆసిఫాబాద్ పేరిట డీడీ చెల్లించి ఆన్‌లైన్‌లో http://tender.telangana.gov.inలో దాఖలు చేయాలని సూచించారు. సంబంధిత పత్రాలు, ఈఎండీలను నిర్ణీత గడువులోగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈఎండీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించని టెండర్లు, నిర్ణీత సమయంలో పత్రాలు సమర్పించని దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9966853227 నంబర్‌పై సంప్రదించవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఈనెల 21న ఉదయం 11.30 గంటలకు బీడ్ డాక్యుమెంట్ అందుబాటులో ఉంటుందని, ప్రీ బిడ్ మీటింగ్ ఈనెల 19న ఉదయం 11.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 5న సాయంత్రం 5 గంటల లోగా బీడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో బిట్స్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో హార్డ్ కాపీలు సమర్పించాలని తెలిపారు. 7వ తేదీ ఉదయం 11.30 గంటలకు టెక్నికల్ బీడ్ తెరవడం జరుగుతుందని, 8వ తేదీ ఉదయం 11.30 గంటలకు ప్రైస్ బీడ్ తెరవడం జరుగుతుందని వివరించారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**నేటి సాక్షి, ఆదిలాబాద్:** జల్సాలకు అలవాటు పడి మెకానిక్ వృత్తిని అడ్డుగా ఉంచుకొని దొంగతనాలు చేస్తున్న ముఠాను జైనథ్ పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం జైనథ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వివరాలను వెల్లడించారు. బేల మండలానికి చెందిన మెకానిక్ సుమిత్, ఆయన మిత్రులు మైనర్ సలీం, షకీల్‌లతో కలిసి మహారాష్ట్రకు చెందిన కృష్ణతో గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. ఆదిలాబాద్ పట్టణంతో పాటు బేల, జైనథ్ కోర్పణ మండలాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. వాహనాల ఇంజన్లు మారుస్తూ, ఇతరులకు అమ్ముతూ నేరాలకు పాల్పడడం జరిగిందని తెలిపారు. నిందితులను జైనథ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుంచి వాహనాలను కొనుగోలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 12 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం తెల్లవారుజామున జైనథ్ ఎస్సై సిబ్బందితో కలిసి జైనథ్ మండల పరిధిలో రాత్రి గస్తీ నిర్వహిస్తున్న క్రమంలో దీపాయిగూడా చౌరస్తా వద్ద ముగ్గురు వ్యక్తులు బైక్‌పై అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు వారిని ఆపేందుకు ప్రయత్నించగా పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని విచారించగా సుమిత్ సకర్కర్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ దహేగావ్ గ్రామానికి చెందిన మైనర్ షేక్ షకీల్‌తో స్నేహం పెంచుకున్నాడు. వీరితో పాటు సలీం అనే వ్యక్తితో కలిసి దొంగతనాలు చేయడం ప్రారంభించారు. అనంతరం వీరు ద్విచక్ర వాహనాలు చోరీ విక్రయించేలా పతకం రచించారు. సుమిత్ తన స్నేహితుడు మహారాష్ట్రకు చెందిన నఖతే కృష్ణ అనే మరో వ్యక్తిని కలిసి అతిని కూడా చోరీలకు భాగస్వామిగా చేసుకున్నాడు. వారు మహారాష్ట్రలోని దుర్గడి గ్రామానికి వెళ్లి అక్కడి నుంచి కలిసి వివిధ ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లు దొంగిలించి, ఆ వాహనాలను స్క్రాప్ వ్యాపారులకు అమ్మేవారన్నారు. మొత్తం 12 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు.




## నాణ్యమైన ఆహారం అందించాలి

### డీటీడీఓ రమాదేవి

**నేటి సాక్షి, అసిఫాబాద్ టౌన్ :** ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఆర్ రమాదేవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ మ్యాట్రిక్ బాలికల వసతి గృహంలో ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న వంట మనుషులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్ని మాట్లాడుతూ వసతి గృహ పరిసరాలలో శుభ్రత తో వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ విద్యార్థుల కు నిర్ణత సమయంలో భోజనని అందించాలని కోరారు. కాలం చెల్లిన ఆహారం విద్యార్థులకు అందించవద్దని , నిత్యం ఆహార పదార్థాలను గమనిస్తూ ఉండలని చెప్పారు. టమాటాలు , ఆలుగడ్డలు త్వరలో చెడిపోయే వస్తువులు పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.వర్షకాలం అంటూ వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు, ఆహారం కలుషితం కాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పిఎంఆర్‌సిఏసిఎంఓ పూర్కా ఉద్ధవ్, ఏటీడిఓలు చిరంజీవి, శ్రీనివాస్, జిసిడిఓ శకుంతల, స్థానిక ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడ్మేత జంగు, వార్డెన్ సాయి, అలీ, అశోక్, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పోషకాహార లోపాన్ని నియంత్రించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**నేటి సాక్షి, ఆసిఫాబాద్:** పిల్లల్లో పోషకాహార లోపం నిష్పత్తిని తగ్గించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, యూనిసెఫ్ ప్రతినిధులతో పోషకాహార లోపం కలిగిన పిల్లల నిష్పత్తిని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిల్లల్లో పోషకాహార లోపం కలిగిన వారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని సూచించారు. సకాలంలో పోషక ఆహారం, అవసరమైన మందులు అందించి పోషకాహారాలు లోపాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోషకాహార లోపం నిష్పత్తిని తగ్గించేందుకు చిన్న పిల్లలకు సరైన సమయంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. జిల్లాలో పోషకాహార సంబంధిత ప్రయత్నాలకు యూనిసెఫ్ బృందం సహకారంతో క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, యూనిసెఫ్ పోషకాహార నిపుణురాలు డాక్టర్ ఖ్యాతి తివారి, న్యూట్రిషన్ ఆఫీసర్ రేష, బృంద సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దంచి కొట్టిన వాన

### జల దిగ్బంధమైన లోతట్టు కాలనీలు

### ఇండ్లలోకి చేరిన వరద నీరు

### నిలిచిపోయిన రాకపోకలు

### ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు



**నేటి సాక్షి, ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లాలో గురు వారం కురిసిన భారీ వర్షంతో ఆసిఫాబాద్, కాగజ్‌గర్ పట్టణాల్లోని లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. గంటసేపు కురిసిన భారీ వర్షంతో ఆసిఫాబాద్ పట్టణంలోని జూబ్లీ మార్కెట్, హడుకోకాలనీ, పైకాజీనగర్, బ్రాహ్మణవాడ, సందీప్‌నగర్‌తో పాటు పలు లోతట్టు కాలనీల్లో వరద నీరు ఇండ్లలో చేరింది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో రోడ్లపై వరద నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చిర్రకుంట వెళ్లే దారిలోని అంకుసాపూర్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కాలనీలతో పాటు పలు మండలాల్లో భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద నీరు చేరింది. నిత్యావసర వస్తువులు తడిసి ముద్దయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతోనే ఇండ్లలోకి నీరు చేరిందని కాగజ్‌నగర్‌లోని పలు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగజ్‌నగర్‌లోని పలు కాలనీల్లో ఉన్న నాలాలపై కబ్జాలు చేయడంతోనే ఇండ్లలోకి నీరు వచ్చిందని కాలనీవాసులు మండిపడుతున్నారు. నాలాలపై కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.





ప్రజల నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శుక్రవారం 18 జూలై 2025 హైదరాబాద్


# తొక్కిసలాట పాపం ఆర్సీబీదే

## హై కోర్టుకు నివేదిక సమర్పించిన కర్ణాటక ప్రభుత్వం

ఐపీఎల్ 2025 విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాట పాపం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)దే అని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. హై కోర్టుకు సమర్పించిన నివేదికలో ఆర్సీబీ బాధ్యతారాహిత్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని పేర్కొంది. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్సీబీ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్సీబీ టైటిల్ సాధించడంతో ఆ జట్టు ఆటగాళ్లు, అభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది.బెంగళూరు నగరం వేదికగా నిర్వహించిన విజయోత్సవ వేడుకలకు లక్షలాది మంది అభిమానులు తరలిరావడంతో చిన్నస్వామి స్టేడియం ముందు భారీ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది గాయపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ సంఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక హైకోర్టు సమగ్ర విచారణ జరిపి నివేదికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించిన నివేదికను కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు అందజేసింది. అందులో సంచలన విషయాలను వెల్లడించింది. 'ఆర్సీబీ నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట జరిగింది. విజయోత్సవ వేడుకల విషయంలో ఆర్సీబీ మేనేజ్‌మెంట్ ఏకపక్షంగా వ్యవహరించింది. పోలీసులను సంప్రదించకుండా.. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సోషల్ మీడియా వేదికగా విజయోత్సవ వేడుకల్లో భాగం కావాలని అభిమానులకు పిలుపునిచ్చింది. ఆర్సీబీ షేర్ చేసిన ఓ వీడియోలో ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి స్వయంగా అభిమానులు విజయోత్సవ వేడుకల్లో భాగం కావాలని పిలుపునిచ్చాడు. ఈ పోస్ట్‌ను 44 లక్షల మంది వీక్షించారు. ఈ వీడియో కారణంగా సుమారు 2-3 లక్షల మంది అభిమానులు స్టేడియానికి వచ్చేలా చేసింది. చిన్నస్వామి స్టేడియం సీటింగ్ కెపాసిటీ 35 వేలు కాగా.. అభిమానులు లక్షల్లో తరలి వచ్చారు. గేట్ నంబర్ 1, 2, 21 వద్ద అభిమానులు గేట్లను బద్దలు కొట్టి లోపలికి వచ్చే



ప్రయత్నం చేశారు. ఆ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌తో పాటు ఈవెంట్ ఆర్గనైజింగ్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్సీఏ) మధ్య సమన్వయం లేకపోవడమే ఈ దురదృష్టకర ఘటనకు కారణం. జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ప్రకారం స్టేడియం లోపల 79 మంది పోలీసులు మాత్రమే ఉన్నారు. బయట ఎవరూ లేరు. అంబులెన్స్‌లు కూడా ఘటన స్థలం వద్ద లేవు. పోలీస్ యంత్రాంగం వైఫల్యం కూడా ఉంది.'అని కర్ణాటక ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఈ రిపోర్ట్‌ను సీక్రెట్‌గా ఉంచేందుకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని హైకోర్టు ఆదేశించడంతో.. ప్రభుత్వం సమర్పించిన వెంటనే బయటకు వచ్చింది. ఇప్పటికే ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ.. ఆర్సీబీ మేనేజర్, కేఎస్సీఏ అధికారులు, ఈవెంట్ మేనేజర్‌పై కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ తొక్కిసలాట నేపథ్యంలో విజయోత్సవ వేడుకలపై బీసీసీఐ ఆంక్షలు విధించడంతో పాటు పలు గైడ్‌లైన్స్ జారీ చేసింది.

# ప్లేయర్లను పట్టించుకోవడం లేదు

### వెస్టిండీస్‌పై ఫ్రాంచైజీ క్రికెట్ ఎఫెక్ట్ పడింది

### వెస్టిండీస్ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా

ప్రపంచ క్రికెట్‌లో వెస్టిండీస్ జట్టు ఒకప్పుడు భీకరంగా ఉండేది. కరీబియన్ జట్టుతో మ్యాచ్ అనగానే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోయేవారు. కానీ, ప్రస్తుతం విండీస్ క్రికెట్ జట్టు పరిస్థితి పూర్తి భిన్నంగా తయారైంది. అది రోజురోజుకూ పతనమవుతోంది. రీసెంట్?గా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్?లో 27 పరుగులకే ఆలౌట్ అవ్వడం దీనికి ఓ ఉదాహరణ. అయితే దీనిపై ఆ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా స్పందించాడు. జట్టు ఇలా అయిపోవడానికి విండీస్ క్రికెట్ బోర్డే ప్రధాన కారణం అని అన్నాడు. ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదని, అందుకే 30 ఏళ్లలోపు ఉన్నవాళ్లు సైతం రిటైర్ అవుతున్నారని అన్నాడు. టాలెంట్ ఉన్న వాళ్లను దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు విఫలమైందని పేర్కొన్నాడు. ఈ విషయంలో భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులను చూసి నేర్చుకోవాలని ఫైర్ అయ్యాడు.అంతేకాకుండా వెస్టిండీస్ క్రికెట్? పతనానికి ఫ్రాంచైజీ లీగ్?లే కారణం అని ఆరోపించాడు. భారీగా ఫీజు చెల్లిస్తున్నందున తమ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడడం కంటే ఐపీఎల్, బిగ్ బాష్ వంటి ఫ్రాంచైజీ లీగ్‌ల్లో ఆడేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నాడు. ఈ కారణంగా తమ ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నారని పేర్కొన్నాడు. ఇందుకు 29ఏళ్ల పూరన్ ఇటీవల కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించడమే ఉదాహరణగా చెప్పాడు."కెరీర్‌లో తమకు నచ్చిన నిర్ణయం తీసుకునే ఆటగాళ్లు చాలా అనేకం ఉన్నారు. ఇందులో నికోలస్ పూరన్ లాంటి టాలెంటెడ్ క్రికెటర్లూ ఉన్నారు. అతడు 29 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. పూరన్ ఎందుకిలా చేశాడో అందరికీ తెలుసే. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఆరుదాకా ఫ్రాంచైజీ లీగ్‌లు ఉన్నాయి. ఇవన్నీ తమ ప్లేయర్లకు భారీగా ఫీజు చెల్లిస్తున్నాయి" అని లారా రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు. అయితే ఈ పరిస్థితికి విండీస్ బోర్డే కారణం అని లారా అన్నాడు కాగా, 29ఏళ్ల పూరన్ రీసెంట్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి ఆశ్చర్యపర్చాడు. టీ20 స్టార్ గా పేరున్న పూరన్ పొట్టి ఫార్మాట్?లో 106 టీ20ల్లో 2275 పరుగులు చేశాడు. 61 వన్డేల్లో 1,983 రన్స్ సాధించాడు. ఇందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలున్నాయి. అయితే 2026లో టీ20 వరల్డ్?కప్ నేపథ్యంలో పూరన్ రిటైర్మెంట్ ఇవ్వడం విండీస్ జట్టుకు తీవ్ర నష్టం అని చెప్పవచ్చు.



# అదరగొట్టిన భారత మహిళల జట్టు

### ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో విజయం

సౌథాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌పై తొలి టీ20 సిరీస్?ను 3-2 తేడాతో ఇప్పటికే నెగ్గిన టీమ్?ఇండియా, ఇప్పుడు అదే జోష్?లో తొలి వన్డేలో రాణించింది.అలా మూడు వన్డేల సిరీస్‌లో భారత్? శుభారంభం చేయగా, తొలి వన్డే ఆసక్తికరంగా సాగింది. హర్మన్‌సేన ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. అయితే తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది.బర్త్ డే గర్ల్ సోఫియా డంక్లీ (83: 92 బంతుల్లో 9 ఫోర్లు), డేవిడ్‌సన్ రిచర్డ్స్ (53) అర్ధశతకాలతో రాణించారు. దీంతో ఆ జట్టు స్కోరు 250 దాటింది. క్రాంతి గౌడ్ (2/55), స్నేహ్ రాణా (2/31) ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ తీసింది. అమన్‌జోత్ కౌర్ మరో వికెట్ తీసింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీప్తి శర్మ (62లి: 64 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) చెలరేగింది. తన మెరుపు ఇన్నింగ్స్?తో ఆకట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (48: 54 బంతుల్లో 5 ఫోర్లు) అదరగొట్టింది. కానీ అర్ధశతకం మిస్ చేసుకుంది.వికెట్‌కు 90 పరుగులు జోడించిన దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్ (48) జట్టును విజయపథంలో నడిపించారు. ప్రతీకా రావల్ (36), స్మృతి మంధాన (28), హర్లీన్ డియోల్ (27), హర్మన్ ప్రీత్ కౌర్ (17), రీచా ఘోష్ (10), అమన్‌జోత్ కౌర్ (20లి: 14 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఛార్లెట్ డీన్ 2, లారెన్ బెల్, సోఫీ ఎకెల్‌స్టోన్, లారెన్ ఫైలర్ ఒక్కో వికెట్ తీశారు. తొలి వన్డేలో విజయంతో విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యం సాధించింది. లక్ష్య చేధనలో టీమిండియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. దూకుడుగా ఆడే ప్రయత్నంలో స్మృతి మంధాన(28) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగింది. దాంతో తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యమే నమోదైంది. ఆ తర్వాత ప్రతీకా రావల్ ఔటవ్వగా, హర్లీన్ డియోల్ వెనువెంటనే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(17) తన వైఫల్యాన్ని కొనసాగించింది. దాంతో భారత్ 124 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జెమీమాతో కలిసి దీప్తి శర్మ జట్టును ఆదుకుంది. ఈ క్రమంలో దీప్తి శర్మ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జెమీమా తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకుంది. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే రిచా ఘోష్(10) కూడా ఔటవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. భారత విజయానికి చివరి 33 బంతుల్లో 33 పరుగులు చేయాల్సి రాగా.. అమన్‌జోత్ కౌర్(14 బంతుల్లో 3 ఫోర్లతో 20 నాటౌట్) దూకుడుగా ఆడి భారత విజయాన్ని లాంఛనం చేసింది. వరుసగా రెండు బౌండరీలు బాది విజయాన్ని అందించింది.

# తుది జట్టులో బుమ్రా ఉండాలి

### నాలుగో టెస్ట్‌లో బుమ్రా కీలకం

### మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించాలంటే తుది జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా ఉండాలని మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా అన్నాడు. ఈ మ్యాచ్ గెలవడం భారత్‌కు కీలకమని, బుమ్రా లేకుండా బరిలోకి దిగడం సరైన నిర్ణయం కాదన్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో టీమిండియా 1-2తో వెనుకంజలో నిలిచింది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి సెషన్ వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా మరో మ్యాచ్ మాత్రమే ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌కు ముందే బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతానని చెప్పాడు. ఈ క్రమంలోనే అతను రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా.. మూడో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. నాలుగో టెస్ట్‌కు బుమ్రా దూరమవుతాడనే ప్రచారం జరుగుతుంది. అయితే నాలుగో టెస్ట్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడించాలని దీప్ దాస్ గుప్తా సూచించాడు. నాలుగో టెస్ట్‌కు 8 రోజుల విశ్రాంతి లభించిందని, రికవరీ అయ్యేందుకు బుమ్రాకు ఈ విశ్రాంతి సరిపోతుందని చెప్పాడు. 'నాలుగో టెస్ట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఆడాలంటే ఖచ్చితంగా ఆడాల్సిందే. బుమ్రాను టీమిండియా తొలి, మూడు, ఐదో టెస్ట్ ఆడించాలనే ప్లాన్ గురించి విన్నాను. కానీ ప్రస్తుతం భారత్ 1-2తో వెనుకంజలో నిలిచింది. నాలుగో టెస్ట్ చాలా కీలకం. కాబట్టి వరల్డ్ బెస్ట్ బౌలర్ అయిన బుమ్రాను బరిలోకి దించాల్సిందే. నాలుగో టెస్ట్‌కు ముందు 8 రోజుల విశ్రాంతి లభించింది. ఐదో టెస్ట్ కంటే నాలుగో టెస్ట్‌లో బుమ్రాను ఆడించాల్సిన అవసరం ఎక్కువగా ఉంది.'అని స్టార్ స్పోర్ట్స్‌తో దీప్ దాస్ గుప్తా చెప్పుకొచ్చాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్ట్ జులై 23 నుంచి ప్రారంభం కానుంది.



# ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం

### అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై

### సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ ప్రకటన

వెస్ట్ ఇండీస్ ఆల్ రౌండర్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ తర్వాత ఆట నుంచి తప్పుకోనున్నాడు. జులై 21 నుంచి వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఆండ్రీ రస్సెల్‌ను ఎంపిక చేశారు. అయితే అతను సిరీస్ మధ్యలోనే రిటైర్మెంట్ తీసుకుంటాడు.రస్సెల్ రెండో మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటాడు. సిరీస్‌లో రెండో మ్యాచ్ జులై 23న జమైకాలోని సబీనా పార్క్ కింగ్‌స్టన్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్ రస్సెల్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది.37 ఏళ్ల ఆండ్రీ రస్సెల్ 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు, నవంబర్ 15న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తన తొలి, ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆరు నెలల తర్వాత 2011లో రస్సెల్ టీ20, వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు.ఆండ్రీ రస్సెల్ వన్డేల్లో 4, టీ20ల్లో 3 అర్ధ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతని అత్యుత్తమ స్కోరు 92 నాటౌటు, ఇది ఒక రికార్డు. రస్సెల్ ఇన్నింగ్స్ వన్డేలలో తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ఏ ఆటగాడికైనా అత్యధిక స్కోరు ఇదే. .వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది, దీనికి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రస్సెల్ దానికంటే ముందే రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడు. అతను తన కెరీర్‌లో 2 సార్లు ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమయ్యాడు. వెస్టిండీస్ 2012, 2016లో టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది, రెండింటిలోనూ ఆండ్రీ రస్సెల్ కీలక పాత్ర పోషించాడు. 2016 సెమీ-ఫైనల్‌లో అతను టీమ్ ఇండియాపై 20 బంతుల్లో 43 పరుగులు చేశాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 4 ఓవర్లలో కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

# ఫిట్‌గా లేకపోతే పక్కన పెట్టండి

### టీమిండియా దిగ్గజ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్

ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రాకు పదే పదే రెస్ట్ ఇవ్వడాన్ని టీమిండియా దిగ్గజ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ తప్పుబట్టాడు. ఫిట్‌గా లేకుంటే సిరీస్ మొత్తానికి పక్కన పెట్టాలని సూచించాడు. ఒక మ్యాచ్ ఆడి మరో మ్యాచ్ రెస్ట్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించాడు. ఇవేం పిల్ల చేష్టలు అంటూ టీమిండియా మేనేజ్‌మెంట్‌పై అసహనం వ్యక్తం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతాడని సిరీస్ ప్రారంభానికి ముందే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా కూడా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతానని తెలిపాడు.ఈ క్రమంలోనే తొలి టెస్ట్ ఆడిన బుమ్రా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ మూడు టెస్ట్‌ల్లో టీమిండియా ఒకే ఒక్క మ్యాచ్ గెలిచింది. సిరీస్‌లో 1-2తో వెనుకంజలో నిలిచింది. సిరీస్‌పై పట్టు సాధించాలంటే టీమిండియాకు నాలుగో టెస్ట్ గెలవడం అత్యంత కీలకం. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా.. బుమ్రా నాలుగో టెస్ట్‌కు దూరమవుతాడనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నిర్ణయాన్ని మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. నాలుగో టెస్ట్‌కు 8 రోజుల విశ్రాంతి లభించిందని, బుమ్రాను ఖచ్చితంగా ఆడించాలని సూచిస్తున్నారు.తాజాగా ఈ వ్యవహారంపై ఓ ఛానెల్‌తో మాట్లాడిన దిలీప్ వెంగ్ సర్కార్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'భారత జట్టు తరఫున ఆడటం ముఖ్యం. ఫిట్‌గా లేకపోతే సిరీస్ నుంచి తప్పుకోండి. అతని(బుమ్రా)కి తొలి టెస్ట్ తర్వాత 7-8 రోజుల విశ్రాంతి లభించింది. అయినా రెండో టెస్ట్‌కు దూరంగా ఉంచడం



ఆమోదయోగ్యమైన నిర్ణయం కాదు. బహుషా గంభీర్, అగార్కర్‌కు ఇలా చేయడం నచ్చుతుందేమో. నాకు మాత్రం ఇలా ఆటగాళ్లు తమకు నచ్చిన మ్యాచ్ ఆడటం అస్సలు నచ్చదు. ఫిట్‌గా ఉంటే జట్టుకు అందుబాటులో ఉండాలి. జట్టు తరఫున అన్ని మ్యాచ్‌లు ఆడాలి. బుమ్రా వరల్డ్ క్లాస్ బౌలర్. అతను భారత్‌కు విజయాలు అందించగలడు. ఒక్కసారి విదేశీ పర్యటనకు వచ్చేరంటే.. జట్టు తరఫున ప్రతీ మ్యాచ్ ఆడాలి. వ్యక్తిగత ప్రాధాన్యత ఆధారంగా మ్యాచ్‌లను ఎంచుకునే ఆస్కారం ఇవ్వద్దు.'అని దిలీప్ వెంగ్‌సర్కార్ చెప్పుకొచ్చాడు.

ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...










## బాహుబలిని కట్టప్ప చంపకపోతే..

### సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ

బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒకవేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీ-మ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల వేదికగా నవ్వులు పూయిస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్-టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' రెండు సినిమాల నిడివి కలిపితే ఐదున్నర గంటలకు పైనే ఉంది. ఈ మొత్తాన్ని మూడున్నర గంటలకు కాస్త అటూఇటూగా కట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం టీ-మ్ ఈ పనిలోనే ఉంది. కథాగమనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు సినిమాలను కలపడం కత్తిమీద సామే. ఇదే విషయమై చిత్ర బృందం కూడా స్పందించింది. అక్టోబరు 31న 'బాహుబలి: ది ఎపిక్'ను విడుదల చేయనున్నారు.



## సోషియో డ్రామాగా వస్తున్న పరదా మూవీ

అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రం 'పరదా'. భిన్నమైన సోషియో డ్రామా కథాంశంతో రూపొందింది. ఆగస్టు 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా ఈ సినిమా నుంచి థీమ్ ఆఫ్ పరదా 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ఈవెంట్‌కు నిర్మాత సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక మంచి విడుదల తేదీ దొరకడానికి ఆరు నెలలు పట్టింది. అన్ని ఏర్పాట్లు- చేసుకున్న తర్వాత అదేరోజు పెద్ద సినిమా రిలీజ్ అయ్యేది. థియేటర్లు దొరకలేదు. అందుకే ఇంత సమయం పట్టింది. నిజం చెప్పాలంటే.. ఒక అమ్మాయి ప్రధాన పాత్రలో నటించిన సినిమా వస్తుందంటే.. ఎవరూ ముందుకురారు. నిర్మాతలు, ఓటీటీ- సంస్థలు, ఒక్కోసారి ఆడియన్స్ కూడా ప్రోత్సహించడానికి ముందుకురారు. అది ఎంత మంచి సినిమా అయినా అంతే. దాన్ని తప్పు అని నేను అనడం లేదు. అది వాస్తవం. 'పరదా' కారణంగానే ఈ వాస్తవాన్ని తెలుసుకున్నాను. మా సినిమా సంవత్సరం క్రితమే రెడీ అయింది. ఏడాదిగా మా టీమ్ పడిన కష్టం దగ్గర నుంచి చూశాను. ఇది చిన్న సినిమా అని అందరూ చెబుతున్నారు.. కానీ ఇది చాలా మంచి సినిమా. ఎన్నో కమర్షియల్ మూమెంట్స్ ఉంటాయి. 'పరదా'ను థియేటర్‌లలో చూడాలని కోరుకుంటు-న్నాను. ఇప్పటివరకూ మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఇకపై కూడా ఇలానే ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అనుపమ అన్నారు.





## హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి

హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీల్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు- యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.

## మోనికా పాట కోసం బాగా కష్టపడ్డా: పూజాహెగ్డే

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు నటి పూజా హెగ్డే. మోనికా బెల్లూచి అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌కు సినీప్రియులు ఫిదా అయ్యారు. ఈ పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీనిని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. కాలు బెణికినప్పటికీ పాట కోసం వర్క్ చేసినట్లు- ఆమె చెప్పారు. మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్‌గా ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ అని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేసినట్లు- ఆమె చెప్పారు. ఆరోజు తాను ఉపవాసం ఉన్నట్లు- తెలిపారు. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'కూలీ' సిద్ధమవుతోంది. హార్బర్ ఇతివృత్తంగా సాగే కథ ఇది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల 'మోనికా' పాటను టీమ్ విడుదల చేసింది. ఇప్పటివరకూ ఈ పాట తెలుగు, తమిళం, హిందీలో 21 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌ను అందరూ మెచ్చుకుంటున్నారు.

## ఆస్కార్ లెవల్లో మహేశ్ మూవీకి ప్లాన్



దర్శకధీరుడు రాజమౌళి ఏం చేసినా భారీ ప్లాన్ తోనే చేస్తాడు. ఇప్పుడు మహేశ్ బాబుతో తీస్తున్న ఎస్ ఎస్ ఎంబీ29 సినిమా కోసం భారీ ప్లాన్ చేస్తున్నాడంట. ఆస్కార్ అవార్డు కోసం రాజమౌళి బిగ్ స్కెచ్ వేస్తున్నట్టు- తెలుస్తోంది. ఆల్రెడీ త్రిబుల్ ఆర్ మూవీతో ఒకటి తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇంకోదానిపై కన్నేసినట్టు తెలుస్తోంది. అయితే తెలుగు నిర్మాణ సంస్థలతో మూవీ చేస్తే ప్రతిసారి ఫారిన్ కేటగిరీలో నామినేషన్స్ వేయాల్సి వస్తోంది. అప్పుడు ఆస్కార్ అవార్డుల అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం మహేశ్ తో చేస్తున్న మూవీని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీద డాక్టర్ కెఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. తెలుగు బ్యానర్ మీద కాకుండా హాలీవుడ్ బ్యానర్ ను మెయిన్ నిర్మాణ సంస్థగా చూపించేందుకు రాజమౌళి ప్రయత్నిస్తున్నారంట. అందుకోసం హాలీవుడ్ కు చెందిన నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు- తెలుస్తోంది. హాలీవుడ్ నిర్మాణ సంస్థను మొదటి ప్రొడ్యూసర్ గా చూపించి కేఎల్ నారాయణను రెండో సంస్థగా చూపించవచ్చు. అలా చేస్తే మూవీ హాలీవుడ్ కోటాలో నేరుగా ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయొచ్చు. అప్పుడు ఎక్కువ విభాగాల్లో ఆస్కార్ కు నామినేషన్స్ వేయొచ్చు. కాకపోతే మూవీ షూట్ ను డైరెక్ట్ గా ఇంగ్లీష్ లో చేయాలి. అదేమంత పెద్ద కష్టం కాకపోయినా.. కొంత బడ్జెట్ పెరుగుతుంది. ఆ లెక్కలు అన్నీ కార్తికేయ చూసుకుంటున్నట్టు- తెలుస్తోంది. అన్నీ కుదిరితే త్వరలోనే దీనిపై అనౌన్స్ మెంట్ వస్తుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
18 జూలై 2025


# నిబంధనల ప్రకారం ఎరువులు,విత్తనాలు విక్రయించాలి

- స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి
- చందుర్తి మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలు, పీఏసీఎస్ లు ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం చందుర్తి మండలంలోని మరిగడ్డ శ్రీ పవన కుమార ఫెర్టిలైజర్ దుకాణం, చందుర్తి మండల కేంద్రం, సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాలు దుకాణాల్లో లువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

- గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు నిర్వహించాలి
- సనుగుల, రామారావుపల్లె ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకొని. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. చందుర్తి మండలంలోని రామారావు పల్లె గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరగడం గమనించిన కలెక్టర్. వాటిని నియంత్రించాలని పంచాయతీ సెక్రెటరీ , అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు నిర్వహించాలి సనుగుల గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఇరువైపులా గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడం, రహదారి వెంబడి వర్షపు నీరు ఉండడాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల వెంట గడ్డి, ఇతర మొక్కలు వెంటనే తొలగించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు చేయించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మండల కేంద్రం లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టాలి

## స్వామి వివేకానంద యూత్అధ్యక్షులు గూడూరి సురేష్



**నేటి సాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరు వరం మండల కేంద్రము లోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టాలని స్వామి వివేకానంద యూత్ సభ్యులు ప్రజల తరుపున మాన కొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ను కోరారు. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లికి భారీ మెజార్టీ ఇచ్చిన గన్నేరువరం మండల కేంద్రం ఏం పాపం చేసిందని, ఎక్కడైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రలు మండల కేంద్రాల్లోనే ఉన్నాయని వృద్దులు, బాలింతలు, వికలాంగులు కు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని,పనులు ఆపి మండల కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోండని శాలువాతో సన్మానించి గజమాల వేస్తామని అన్నారు.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంజూరు చేశారని మండల కేంద్రంలో కట్టాలని సూచించారని ఆఫీసులు మీ ఇష్టం ఉన్న దగ్గర పెడుతే ఊరుకోమని మా దగ్గర పెట్టకపోతే మా ఓట్లు అడగవద్దని, వివేకానంద యూత్, గన్నేరువరం గ్రామ యువత ఐక్యత ఎలా ఉ ంటుందో మండల కేంద్రం ఏర్పాటు అప్పుడు ఉద్యమ చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వెంటనే ఆపాలని గ్రామ సభ పెట్టీ ప్రజలకు ఉపయోగపడే విధంగా మండల కేంద్రం లోనే నిర్మించాలని,కోరారు. ఈరోజు జరగాల్సిన విజ్ఞప్తి దీక్షకు అనుమతి నిరాకరించడం ప్రజా పాలనా ఎట్లా అవుతుందని, అనుమతుల పేరుతో ప్రజల ఆత్మగౌరవాన్ని పోగొట్ట లేరని, గుట్టల వద్ద పనులు ఆపేదాక ఉ ద్యమిస్తామని ఇది మొదటి అడుగు మాత్రమే అని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరి సురేష్ యువజన సభ్యులు టేకు అనిల్, పాలపు అజయ్, మెరుగు రాము, ఎండి నదిమ్, పత్తి అంజి, సిరిగిరి తిరుపతి, బోయిని ప్రశాంత్, బుర్ర అచ్యుత్ గౌడ్, తాటికొండ తిరుపతి, బత్తిని శేఖర్, బత్తిని రవీందర్, కొండ అన్వేష్, పాకరాజు, సిరిగిరి అంజయ, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

## నారాయణపేట ఏఎస్ఐ ఆంజనేయులు




**నేటి సాక్షి,నారాయణపేట, జులై 17, ( ఇమామ్ సాబ్) :**పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారి ఉత్తర్వుల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఏ ఎస్ ఐ ఆంజనేయులు తెలిపారు. గురువారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రం లో ఏ ఎస్ ఐ ఆంజనేయులు ఆధ్వర్యం లో నారాయణపేట పోలీసులు ముమ్మరంగ వాహనాల తనిఖీలు నిర్వహించి పలు వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహన దారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి 05 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఏ ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ... మద్యం సేవించడం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని ఆరోగ్య నికి నష్టం జరుగుతుందని లివర్ ప్రాబ్లం గుండె జబ్బులు మెదడు పనితీరు మందగించడం జరుగుతుందిని, మద్యం తాగిన తర్వాత వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, కుటుంబ కలహాలు జరుగుతాయని ఆర్థికంగా నష్టం జరిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. యువత భవిష్యత్తు దెబ్బ తినడం చదువు ఉద్యోగం జీవిత లక్ష్యాలు నాశనం అవుతాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగా ఉండి మీరు మద్యం సేవించకపోతే పిల్లలు కూడా దూరంగా ఉంటారని, మంచి జీవన విధానం కోసం మద్యం నుంచి దూరంగా ఉండండి కుటుంబం ఆనందంగా, సమాజం శాంతిగా ఉండాలంటే మద్యానికి దూరంగా ఉండాలని తెలిపారు.

# బోనాల సంబరాలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల గ్లోబల్ హైట్స్ ఈ టెక్నో స్కూల్లో గురువారం ఘనంగా బోనాల సంబరాలు అంగరంగ వైభవంగా భారతీయ తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా బోనాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు పోతరాజు వేషాలతో మరియు విద్యార్థినిలు దుర్గామాత నవరూపాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను పాటిస్తూ మన హైందవ సనాతన, ధర్మ సిద్ధాంతాలను మనం ముందుకు తీసుకెళ్లాల్సిందిగా మరియు విద్యార్థుల్లో అవగాహన కల్పించవలసిన అవసరం నేడు సమాజంలో ఎంతగానో ఉందని, మన సంస్కృతి సాంప్రదాయాలు, సైన్స్ తో మేలవితమైనవి అని అన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, ఉపాధ్యాయుల బృందం మరియు పోషకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు మెంబర్షిప్ హామీ ఇచ్చిన జౌళి శాఖ అధికారి

## టి యు సి ఐ జిల్లా కార్మిక నాయకుడు కంచె నారాయణ డిమాండ్ తో



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 17, ( ఇమామ్ సాబ్ ) :** నారాయణపేట పట్టణంలో చేనేత కార్మికులు గాంధీనగర్ కు చెందిన వంద మందికి చేనేత సంఘంలో మెంబర్షిప్ కల్పించాలని గత 8 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కి గాంధీనగర్ కి చెందిన కార్మికుల వారసులం మాకు మెంబర్షిప్ కావాలని మాతో పాటు టి యు సి ఐ కార్మిక సంఘం కంచె నారాయణ ఎదురింటి నర్సింలు ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ రోజు జౌళి శాఖకు చెందిన డి ఓ విజయ్ కుమార్ గారు కలెక్టర్ ఆఫీస్ జౌళి శాఖ ఛాంబర్ లో డి ఓ సమక్షంలో గాంధీనగర్ కు చెందిన కార్మికుల వారసులకు హామీ ఇవ్వడం జరిగింది. గాంధీనగర్ కు చెందిన కార్మిక వారసులు నికిల్,నవీన్, రాఘవేంద్ర, కిరణ్, నరేష్, జగదీష్, నాగేష్, రాజేష్, అభిషేక్, శ్రీమన్నారాయణ, అజయ్, అభిషేక్, నరేష్ పాల్గొన్నారు.

# శ్యాండ్ బజారుకు అడ్డుకున్న అక్రమార్కులు



**నేటి సాక్షీ చెన్నూర్ టౌన్:** చెన్నూరు ప్రజలకు గోదావరి ఇసుక అందించాలని మంత్రి గడ్డం వివేక్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న శ్యాండ్ బజారు పనులు పట్టణానికి చెందిన పలువురు అక్రమార్కుల అడ్డగింపు. రెవెన్యూ అధికారులపై, కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్తులపై అసభ్య పదజాలంతో దూసించిన అక్రమార్కులు. విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.

# డి.కే అరుణమ్మకు ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 17, ( ఇమామ్ సాబ్) :** భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాద్యాక్షురాలు,మహబూబ్ నగర్ పార్లిమెంట్ సభ్యురాలు,శ్రీమతి . డి కే అరుణమ్మ కు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( ఎఫ్.సి.ఐ) రాష్ట్ర చైర్మెన్ గా హాక భవన్ హైదరాబాద్ లో బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా,వారికి హార్థిక శుభాకాంక్షలను బిజెపి పార్టీ నాయకులు సుంకు ఉమేష్ కుమార్, తిరుపతి రెడ్డి కందూరి విశ్వేశ్వర్ రెడ్డి లు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలు పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 17 :** వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లపాటు మహిళలను మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి, మాయమాటలతో మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు 500 కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి, సన్న బియ్యం పంపిణీ, రెండు లక్షల రుణమాఫీ, 500 రూపాయల బోనస్ తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో, ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్లు రుణాలు ఇవ్వాలని నిర్ణయించు కున్నామన్నారు. అందులో భాగంగానే మొదటి ఏడాదిలోనే లక్ష్యానికి మించి రూ.21600 కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందజేశామన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటిన్లు, పెరటి కోళ్ల పెంపకం, మిల్క్ డైరీలు, అంతేకాక మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర వ్యాప్తంగా 150 బస్సులు ఇచ్చి, ఆర్టీసీతో ఒప్పందం చేయించి మహిళా సంఘాలను వ్యాపారంలో భాగ్యస్వామ్యులను చేశామన్నారు. అంతేకాక పెట్రోల్ బంకుల యాజమాన్యులను చేశామని, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం మహిళా శక్తి సంబరాల్లో భాగంగా 2487 మహిళా సంఘాలకు 2 కోట్ల 78 లక్షల 28 వేల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు లను, 255 మహిళా సంఘాలకు 25 కోట్ల 20 లక్షల 25000 వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్ లను కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల, భూత్పూర్, సిసి కుంట మండలాల మహిళ సమైక్య సంఘాలు బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ వారికి అద్దెకివ్వడంతో వచ్చిన ఆదాయంకు సంబంధించి 2 లక్షల ఎనిమిది వేల రూపాయల చెక్కును, మహిళా సంఘాల సంబంధించిన 18 మంది సభ్యుల లోన్ బీమా మొత్తం 18 లక్షల 9 వేల రూపాయల చెక్కు ను జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మహిళా సంఘాలకు ఎమ్మెల్యే జియంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, ఆయా మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు తిరుపతి ప్రజలకు అంకితం

## సహచర కార్పొరేటర్లకు , కమిషనర్ గారి నేతృత్వం లోని అధికారులు , సిబ్బందికి అభినందనలు-మేయర్ డాక్టర్ శిరీష



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** భారత ప్రభుత్వం ప్రతి ఏటా నగర పాలక సంస్థలకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డు "స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు" ను తిరుపతి నగర ప్రజల తరపున అందుకునే అరుదైన గౌరవం దక్కినందుకు గర్వంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఒక ప్రకటన లో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయిన నేపథ్యంలో నూఢిల్లీలోని విద్యా భవన్ లో భారత రాష్టపతి గారి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య గార్ల తో కలిపి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ తన స్పందన తెలియజేశారు. లిస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డును తిరుపతి నగర ప్రజలకు అంకితం ఇస్తున్నామని తెలిపారు. నాతోటి కార్పొరేటర్లు , కమిషనర్ గారి నాయకత్వంలో అధికారులు సిబ్బంది అవిరాల కృషి ఫలితమే ఈ అవార్డు అని మేయర్ తెలుపుతూ ఈ ప్రయత్నంలో తిరుపతి నగర ప్రజలు అందించిన సహకారం మరువలేను అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ఒక సాధారణ కుటుంబం కు చెందిన నేను ఈ రోజు దేశ రాష్టపతి గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి అరుదైన గౌరవం పొందగలిగాను అంటే అది మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు మహిళలకు , బలహీన వర్గాల వారి కి రాజకీయాలలో ఇచ్చిన ప్రాదాన్యత మాజీ శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి గారు నన్ను మేయర్ గా చేయడంతోనే సాధ్యం అయినదని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత.. అలాంటి కృషి మనం చేస్తున్నాం కాబట్టే 2020 – 24 కు లిస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయినదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో మరింత పట్టుదలతో తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం శ్రీవారి భక్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. 2020 నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేడు ఈ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం జరిగిందని 24 లో రాష్ట ప్రభుత్వం మారినా రాజకీయ ప్రభావం నగరపాలక సంస్థ మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని నగర పరిశుభ్రతను , అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని అదే తరహాలో రాబోవు రోజుల్లో కూడా వివాదాలకు అతీతంగా నగరపాలక సంస్థ ను నడిపి ప్రయత్నం మేయర్ గా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.. నగర అభివృద్ధికి ఎప్పటి లాగే నగర పాలక సంస్థ కు టిటిడి, తిరుపతి ఎంపీ గురుమూర్తి గారి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారి,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారి సలహాలు, సహాయం తీసుకుని తిరుపతి నగర అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళతామని ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.

# పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

## పి డి ఎస్ యు




**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 17 :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా నారాయణగూడ చౌరస్తాలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యార్థులు పోస్ట్ కార్డులు పంపడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత టిఆర్ఎస్ ప్రభుత్వం లానే విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందవలసిన స్కాలర్ షిప్ లు, రియంబర్స్మెంట్ దాదాపు ఎనిమిది వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఆధారితంగా పేద విద్యార్థులు ఆర్థికంగా మానసిక ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, స్కాలర్ షిప్స్, రియంబర్స్ మెంట్ లు పెండింగ్ లో ఉన్న మూలాన ఫీజులు కట్టమని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయని అటు ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వ మాత్రం ఏమి పట్టనట్లు ఉంటుందని, తక్షణమే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, రియంబర్స్ మెంట్ లను విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె గణేష్ నాయకులు వంశీ, సుదీర్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఈత మొక్కలు నాటిన తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ సిఐ బాబా



**నేటిసాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** తిమ్మాపూర్ ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం చాకలివాని పల్లె గ్రామ పరిధిలోని కూనవానిపల్లి చెరువు కట్టకు ఎక్సైజ్ శాఖ సీఐ బాబా, గౌడ సంఘం సభ్యులతో కలిసి 500 ఈత మొక్కలు నాటారు. కార్యక్రమం అనంతరము గన్నేరువరం మండలంలోని పలు గ్రామాల్లో గీత కార్మికుల నుంచి తాటి కల్లును శాంపిల్ కు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, గౌరవ అధ్యక్షులు బుర్ర లక్ష్మీరాజాం గౌడ్, గౌడ సంఘం మండల కోశాధికారి బుర్ర రాజ్ కోటి గౌడ్,గౌడ సంఘం గ్రామ ఉపాధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, గౌడ సంఘం గ్రామ కోశాధికారి బుర్ర మల్లేశం గౌడ్,గుండా నర్సయ్య బుర్ర కోటేశ్వర్ గౌడ్, వివేకానంద యూత్ అధ్యక్షులు గూడూరి సురేష్,కాందాల నవీన్ గౌడ్ బుర్ర అచ్చిత్ గౌడ్, మెరుగు రాము గౌడ్, వివేకానంద యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో సత్తా చాటాలి

## మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 17 :** విద్యార్థినిలు ప్రపంచ స్థాయిలో సత్తా చాటాలని తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సూచించారు. మక్తల్ పట్టణంలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల- ఉట్కూరు లో ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన 72 మంది విద్యార్థినిలకు సర్టిఫికెట్ లను అందజేశారు. విద్యార్థినిలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలక్రిష్ణారెడ్డి, గురుకుల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఇతర నాయకులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించిన ప్రజలు




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 17 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్న చింతకుంట మండలం దమగ్నాపూర్ లోని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నివాసంలో గురువారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్)కి నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయనతో కలిసి చర్చించారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
18 జూలై 2025


# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**నేటి సాక్షి, మెట్ పల్లి :** ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు అన్నారు. పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం మెట్ పల్లి మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్,బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హైస్కూల్,వేంపేట్,ఆరపేట్ పాఠశాలలో సభ్యత నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. హెల్త్ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేస్తామని అదేవిధంగా గురుకుల పాఠశాల పని వేళలా మార్పునకు ప్రభుత్వానికి ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డికి వినతి పత్రం అందించమని త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగా ప్రసాద్, బాలకిషన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మద్దిరాల గణేష్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు నడిగడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ నేపథ్యంలో అధికారులతో సమీక్ష

## ఉప్పల్ ఎమ్మెల్యే

**నేటి సాక్షి,ఉప్పల్ జులై 17 :** అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో కాప్రా డీసీ జగన్ అధ్యక్షతన బోనాల పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాచారం మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఏసిపిలు చక్రపాణి, వెంకట్ రెడ్డి జి హెచ్ ఎం సి ఈ ఈ నాగేందర్, వాటర్




వర్క్స్ ఎండీ సంతోష్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు

## రూ. 30లక్షలతో చేపట్టనున్న పనులు

**నేటి సాక్షి, ఉప్పల్ జులై 17 :** నాచారం డివిజన్‌కు నిధులు మంజూరు అయ్యాయి. నాచారం డివిజన్‌లోని కార్తికేయ నగర్ కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.33 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు నిధులను మంజూరుకు సహకరించిన పరమేశ్వర్‌రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు. నాచారం డివిజన్‌లోని శుభం క్లాసిక్ అపార్టుమెంట్,కార్తికేయ నగర్ లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు అయ్యాయి కార్తికేయ నగర్ కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను పరమేశ్వర్‌రెడ్డి, అందచేశారు. ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి ఎల్ వీ రావు రిత్విక్ శర్మ దివ్య కాంచన శామ్ సుందర్, వీర రెడ్డి, ఎల్ వి ప్రసాద్,శాస్త్రి కనకయ్య శరత్



ప్రమిత్, కిషోర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పండించిన పంట మొత్తాన్ని కంపెనీలు కొనుగోలు చేస్తాయి



## జిల్లా కలెక్టర్ హామీతో శాంతించిన విత్తన పత్తి రైతులు

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** ఆయా కంపెనీలు మరియు ఆర్గనైజర్లు విత్తనపత్తి సాగు చేస్తున్నటువంటి రైతుల నుండి ఎకరాకు రెండు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడంతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్ కార్యాలయం చేరుకొని రైతులు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు

### ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ

శుక్రవారం మాపు క్రాసింగ్ ప్రారంభమయ్యే సందర్భంలో, ఇప్పటికే ఎకరానికి లక్షకు పైగా పెట్టుబడి పెట్టగా ఇప్పుడు కంపెనీలు మరియు ఆర్గనైజర్లు కొత్త నాటకానికి తెరలేపారని కేవలం ఎకరానికి రెండు క్వింటాలే కొంటామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు మీకు విత్తనాలు అవసరం లేనప్పుడు మీకు సరిపడా ఎకరాలకు మాత్రమే ఫౌండేషన్ సీడ్ ఇవ్వకుండగా మధ్యలో ఇలాంటి కిటుకు పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.కచ్చితంగా కలెక్టర్ గారు మరియు కంపెనీ ప్రతినిధులు ఆర్గనైజర్లు మాట్లాడుకుని రైతులు పండించిన మొత్తాన్ని కొనుగోలు చేసేలా హామీ ఇస్తేనే ఇక్కడి నుంచి కదిలేదని అన్నారు కలెక్టర్ సమక్షంలో కంపెనీ ప్రతినిధులు మరియు ఆర్గనైజర్లు పాల్గొని రైతులు పండించిన పంట మొత్తాన్ని కొంటామని హామీ ఇవ్వడంతో కలెక్టర్ గారు మరియు ఎస్పీ గారు రాష్ట్ర వ్యవసాయ శాఖ జేఏడీ గారు రైతుల దగ్గరికి వచ్చి పండించిన మొత్తాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు ఆయా కంపెనీల నుండి రాతపూర్వకంగా హామీ తీసుకున్నామని చెప్పడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎవరైనా ఆర్గనైజర్లు గాని కంపెనీలు గానీ మేము ఎకరానికి రెండు క్వింటాలు మాత్రమే తీసుకుంటామని చెబితే నేరుగా వచ్చి ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. అలాగే పోయిన సంవత్సరం ప్రకారమే రేట్ ఇవ్వాలని గత సంవత్సరం పంటకి ఇప్పటిదాకా పేమెంట్ ఇవ్వలేదని రైతులకు పెట్టుబడిగా అడ్వాన్సులు ఇవ్వాలని కోరగా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు కార్యదర్శి లవన్న మండలాల అధ్యక్షులు విష్ణు,బలరాం నాయుడు,గోవిందు, ప్రేమ్ రాజ్, రంగస్వామి, అవని శ్రీ, సుభాష్, మునెప్ప, లక్ష్మన్న, మల్దకల్,వెంకటేష్, స్వామి,గోపాల్, తిమ్మప్ప, మీసాల, కృష్ణన్న, అమరేష్, వాసు, బత్తలయ్య, నేతన్న ఆశన్న, భూపతి, శివప్ప, జమ్మన్న, నరసింహులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి పారుశుద్ధ్య సిబ్బందికి కిట్లను పంపిణీ



**నేటి సాక్షి, ఉప్పల్ జులై 17:** ఉప్పల్ నియోజకవర్గం లోని చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డి చందన తో కలిసి పంపిణీ చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత ఇచ్చిన తక్కువే అన్నారు, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మినగాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సానిటేషన్ సిబ్బంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనభోజనాలకు తరలి వెళ్లిన విశ్వబ్రాహ్మణులు



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలోని విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రతి సంవత్సరంలో వచ్చే ఆషాడ మాసంలో పిల్ల పాపలతో వనభోజనాలకు తరలివెళ్లారు. అనంతరం పోచమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర నైవేద్యం సమర్పించి వర్షాలు కురవాలని పాడి పంటలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.అనంతరం సంయుక్త భోజనాలు చేశారు.

# యాదగిరి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



**నేటి సాక్షి, ఉప్పల్ జులై 27 :** రామంతాపూర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బెజ్జం యాదగిరి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. యాదగిరి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బెజ్జం యాదగిరి గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, రఫిక్,శ్రీకాంత్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి యాదగిరి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. యాదగిరి కుటుంబాన్ని ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# అమ్మవారి సేవలో తుడా చైర్మన్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** సిరులతల్లి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి ఎక్స్ అఫీషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి, బీహార్ కు చెందిన ప్రీతం స్వామీజీతో కలిసి దర్శించుకున్నారు. వీరికి ఆలయం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లను చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శించుకున్న అనంతరం పండితులు వేద ఆశీర్వచనం ఇవ్వగా టిటిడి అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# ఎస్ ఆర్ ఎస్ పి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

### జెడ్పి మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**నేటిసాక్షి, రాయికల్ :** రైతుల కళ్ల ముందే నారుమడులు నీళ్లు లేక ఎండిపోతున్నాయని తక్షణం ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ కోరారు. ప్రస్తుత దుర్భార పరిస్థితి చూస్తే కాలం కాటేసిన కరువుల లేదని, ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం తెచ్చిన కరువేనని ఆరోపించారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ కు నీళ్లు విడుదల చేయాలనీ కోరుతూ గ్రామంలోని కెనాల్ వద్ద గురువారం రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ముక్కోటి దేవుళ్లపై ప్రమాణాలు చేసి, అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగి, హామీలు అమలు చేసేలా బుద్దిని ప్రసాధించాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం దావ వసంత మాట్లాడుతూ రైతుల గోస చూడలేక, రైతుల ఆవేదనను ప్రభుత్వంకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఇక్కడికి వచ్చి రైతులతో కలిసి నిరసన చేపట్టడం జరిగిందన్నారు. గత బిఅర్ఎస్, హయాంలో కెనాల్ లు, చెరువులు, కుంటలు జల కళతో నిండి ఉండేవని, చెరువులు మత్తళ్లు దుంకిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కెనాల్ లో నీళ్ళివ్వలేక, రైతుల కళ్ళలో నుండి కన్నీళ్లు తెప్పించే విధంగా పాలన సాగిస్తున్నారన్నారు. రైతులను ఆదుకునేందుకు తక్షణమే ఎస్సారెస్పీ నీటిని విడుదల చెయ్యాలని, లేని పక్ష్యంలో రైతులతో కలిసి నీటీ విడుదలకు బిఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ , కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎఎంసి ఛైర్మన్ ఎనగందుల ఉదయశ్రీ, మాజీ ఎంపిటిసి దొంతి నాగరాజు, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొండపల్కుల రత్నాకర్ రావు, మహేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయికుమార్, కన్నక మహేందర్ నాయకులు అనుమల్ల మహేష్, జానా గంగాధర్ ,రాచమడుగు సాగర్ రావు, శ్రీ రాముల సత్యనారాయణ, కమాలకర్ రావు, పడాల సత్యం, ప్రశాంత్ రావు, అభికృష్ణ, సుతారి తిరుపతి, హరి కృష్ణ, జలపతి రెడ్డి, గంగారెడ్డి, లక్ష్మణ్, రాజిరెడ్డి, సంజీవరెడ్డి , చంద్రయ్య, అశోక్ , కుమార్ ,మోహిద్, నరేష్ గౌడ్, ఆశాలు, లింగారెడ్డి, నర్సయ్య, గంగమల్లు, నరేష్, ఎర్రయ్య, బక్కన్న, చిన్న పోచాలు, సోమయ్య, రాజు, రాము రైతులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

### టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 17 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయింది.రైతులకు వరి పంటకు రూ. 500 బోనస్ ఇస్తా అని చెప్పి మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మండిపడ్డారు. గురువారం తన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణపేట గౌరవ ఎమ్మెల్యే గారు ధన్వాడ పెద్ద చెరువుకు నీళ్ళు తెస్తామని అబద్ధాలు చెబుతున్నారని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం బీఆర్ఎస్ పార్టీ హాయంలోనే పూర్తయిందనీ మీరు కనిసం కాలువలు తీస్తే చాలు రైతులకు నీళ్ళు అందుతాయని ధన్వాడ పెద్ద చెరువుకు నీళ్ళు ఎలా తెస్తారో చెబితే సంతోశిస్తామని నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం డీపీఆర్ లో ధన్వాడ పేరు లేదు జనరల్ సెక్రటరీ కే.చంద్రశేఖర్ ప్రశ్నించారు. కరిఫ్ సీజన్ ప్రారంభమై నెల గడుస్తున్నా రైతులు పెట్టుబడి బడి పెట్టే సమయంలో బోనస్ అందక ఇబ్బందులు పడి అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పడుతున్నారునీ తక్షణమే రైతులకు రూ,500 బోనస్ ఇవ్వాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేడు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇట్టికార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, ధన్వాడ మండల ప్రధాన కార్యదర్శి కే.చద్రశేఖర్, బిసి సెల్ నాయకులు వడ్ల శాంతి కూమార్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే.శివరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్, శ్రీశైలం ,మైనారిటీ నాయకులు నాసర్,యువ నాయకులు ఇర్ఫాన్, అలుగు మీది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలు పంపిణీ




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 17 :** ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన రాత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తొలి సారిగా సరఫరా చేసిన రాత పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థులకు రూ 9 వేల రూపాయల విలువైన రాత పుస్తకాలు రావడం తో విద్యార్థులు ఉబ్బిత బ్బియ్యారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థుల కు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు రాత పుస్తకాలు సైతం ఉచితంగా పంపిణీ చేయడం పై విద్యార్థుల తల్లిదండ్రులు స్వాగతిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపా యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం ఎస్.కల్పన ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సీడ్ పత్తి రైతుల నిరసన

### నడిగడ్డ లో సుమారు 20 కంపెనీ లకు పైగా సీడ్ పత్తి కంపెనీలు పత్తి సీడ్ ఉత్పత్తి కోసం రైతులకు ప్రోత్సహించారు.



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** నడిగడ్డ లో సుమారు 20 కంపెనీ లకు పైగా సీడ్ పత్తి కంపెనీలు పత్తి సీడ్ ఉత్పత్తి కోసం రైతులకు ప్రోత్సహించారు. పంట వేసిన తర్వాత ప్రస్తుతం సీడ్ కంపెనీ చేతులెత్తేసి కేవలం ఎకరాకు రెండు క్వింటాల పత్తి విత్తనాలే కొంటామని చెప్పడం రైతులను మోసం చేయడమే అని నాయకులు తెలిపారు. గురువారం సీడ్ కంపెనీ లకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం ముందు పత్తి సీడ్ పండించే రైతుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి, బీజేపీ, సీపీఎం, బీఆర్ఎస్, పాలమూరు అధ్యయన వేదిక సంఘాలు మద్దతు ఇచ్చి రైతులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ధర్నా ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా నడిగడ్డ లో పత్తి సీడ్ ఉత్పత్తి కి అనేక కంపెనీలు పత్తి సీడ్ ఇచ్చి సీడ్ ఉత్పత్తి చేసేవారని అనేక సంవత్సరాలు గా కంపెనీ లు రైతుల కష్టాన్ని దోచుకొన్నాయని విమర్శించారు. సీడ్ పండించే రైతులు మాత్రం లాభపడలేదు కానీ సీడ్ కంపెనీ లు, సీడ్ ఆర్గనైజర్ లు లాభపడ్డారని విమర్శించారు. ఈ సంవత్సరం పత్తి సీడ్ పండించే రైతుల వద్ద కేవలం 2 క్వింటల్లా పత్తి గింజలను కంపెనీలు కొంటామని చెప్పడం రైతులను మోసం చేయడమే అని అన్నారు. జిల్లా కలెక్టర్ రైతులు, సీడ్ కంపెనీ ల మధ్య సీడ్ పంట కొనుగోలు ఒప్పందం చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రైతులు ఇప్పటికే రెండు నెలలు పత్తి పంట వేశారని మధ్యలో కంపెనీ లు పంట కొనుగోలు చేయము అంటే రైతులు ఉరి వేసుకుని పరిస్థితి వస్తుందని తెలిపారు. బేషరతుగా కంపెనీ లు రైతులు పండించిన సీడ్ పంట మొత్తం కంపెనీలు యధావిధిగా కొనుగోలు చేయాలని లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్, బుచ్చి బాబు, బీజేపీ నాయకులు రామాంజనేయులు, రజక జయశ్రీ, బీ ఆర్ ఎస్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కుర్వ పల్లయ్య, పాలమూర్ అధ్యయన వేదిక ఇక్బాల్, సీఐటీయూ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### అందించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 17 :** పేట జిల్లాలోని మక్తల్ నియోజవర్గంలోని ఐదు మండలాలు మక్తల్ ,మాగనూర్, కృష్ణ ,ఉట్కూర్, నర్వకు చెందిన 140 మంద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర పాడి,పశు సంవర్ధక, డెయిరీ, క్రీడా, యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి లో నమస్తే డే




**నేటి సాక్షి, మెట్ పల్లి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా మెట్ పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం (నమస్తే డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు,వేస్ట్ పిక్చర్ కి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించడం జరిగింది. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు పి.పి.ఈ వ్యక్తిగత రక్షణ పరికరాల గురించి అవగాహన కల్పించడంతో పాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కలిపించారు. వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ టి మోహన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ విధులు నిర్వహిస్తున్నప్పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ మరియు వేస్ట్ పిక్చర్ ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ దత్పాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,నరేష్,అశోక్, పారిశుద్ధ్య కార్మికులు మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 18 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు పెద్ద పకీరయ్య భార్య శివమ్మ గురువారం మృతి చెందింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. మృతురాలి పార్థీవ దేహం పై మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ యువసేన నాయకులు పాల్గొన్నట్లు యువసేన నాయకుడు పెద్ద చింతకుంట వేణుగోపాల్ తెలిపారు.

# నేడు వాసవి మాత పల్లకి సేవ



**నేటి సాక్షి, దేవరకద్ర, జులై 17 :** దేవరకద్ర నియోజ కవర్గం కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని భక్తశ్రద్ధలతో, సాంప్రదా రీతిలో నిర్వహించానున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం భక్త 2 వ బృందం లగిశెట్టి కళ్యాణి బృందం ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు వారి బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రాత్రి 7 గంటలకు అమ్మవారి శ్రీ చక్రాలకు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని కూడా నిర్వహించ నున్నారు. 7:30గంటలకు లలితా సహస్రనామ పారాయణం పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 8:30 గంటలకు అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.9 గంటలకు తదుపరి అమ్మవారికి మహా మంగళ హారతి కార్యక్రమం జరుగుతుంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని లగిశెట్టి కళ్యాణి వారి బృందం ఆధ్వర్యంలో అల్పాహారం టిఫిన్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. కావున ఈ పూజా కార్యక్రమాలకు భక్తులతో పాటు స్థానిక ఆర్యవైశ్యులందరూ అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షు కల్వ కన్నయ్య శెట్టి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా విశ్వహిందూ పరిషత్ (మాజీ ) అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్యలు కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
18 జూలై 2025


# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

- పోలీసుల ప్రత్యేక చర్య
- జనాల హర్షం.. అభినందనలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ "సురక్షిత ప్రయాణం" అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా జగిత్యాల పట్టణం లోని నటరాజ్ థియేటర్ రోడ్డు నండి వాహనాలు వచ్చి నేషనల్ హైవే ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్..ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆధ్వర్యం లో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ చర్య వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమదల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడం లో కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ




గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

# స్వచ్ఛ-సర్వేక్షన్ 2024-2025 భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సర్వే

- నార్సింగి పురపాలక సంఘానికి 3వ ర్యాంకు
- మణికొండ మున్సిపాలిటీకి 7వ ర్యాంకు,
- 19వ ర్యాంక్ తో బిజెఎంసి
- అవార్డు దక్కించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ

**నేటి సాక్షి రాజేంద్రనగర్ ప్రతినిధి, జులై 17 :** స్వచ్ఛ-సర్వేక్షన్ 2024-2025 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ-సర్వేక్షన్ చేపట్టిన సర్వే కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీకి 7వ ర్యాంక్ దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షన్ 24024-25 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా మున్సి పాలిటీలకు ర్యాంకుల ను ప్రకటించింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఉన్న ఒక జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, కార్పొరేషన్ గా ఉన్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్, శంషాబాద్ నార్సింగి మణికొండ మూడు మున్సిపాలిటీల్లో 2024-25 స్వచ్ఛ సర్వేక్షన్ లో కేవలం నార్సింగి మణికొండ మున్సిపాలిటీలు ర్యాంకుల సాధించగా శంషాబాద్ మున్సిపాలిటీ కి ఎలాంటి ర్యాంక్ దక్కలేదు. గండిపేట మండల పరిధిలో ఉన్న బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ కు 19వ ర్యాంకు దక్కగా,నార్సింగి మున్సిపాలిటీ 3వ ర్యాంకు సాధించగా, మణికొండ




మున్సిపల్ 7వ ర్యాంకు దక్కించుకుంది. అయితే ప్రతిరోజు నిరంతరంగా పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న బండ్లగూడ జాగీర్ మున్సిపాలిల్ కార్పొరేషన్ మాత్రం 19వ ర్యాంకుతో సరిపెట్టుకుంది. అప్పుడప్పుడు అడపాదడపా కార్యక్రమాలు శానిటేషన్ పనుల నిర్వహణ ప్రక్రియ పరిశీలన పనులను చేస్తున్న నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలు కంటే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షన్ లో చాలా వెనుకబడింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి పచ్చదనం పరిశుభ్రత ఫ్రైడే డ్రై డే లాంటి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలు చేపట్టకపోవడంతోనే 20 ర్యాంకు లోపల శంషాబాద్ మున్సిపాలిటీ పేరు లేకపోవడం గమనార్హం. నిరంతరం అన్ని కార్యక్రమాలు పచ్చదనం పరిశుభ్రత వనమహోత్సవ కార్యక్రమాలతో పాటు ఫ్రైడే డ్రైడేలాంటి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్ని చేపట్టిన బండ్లగూడ జాగిర్ మున్సిపాల్ కార్పొరేషన్ మాత్రం చివరి నుంచి రెండో స్థానంలో నిలిచి పరువు దక్కించుకుంది.రాబోయే రోజుల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మున్సిపాలిటీలు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో మరింత ముందుకు వెళ్లాలని నియోజకవర్గంలో ని మున్సిపాలిటీల ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి మహిళా శక్తి మంతురాలు-చేవెళ్ల ఎమ్మెల్యే

- చేవెళ్ల పట్టణంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల పట్టణంలోని కేజిఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీలి కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యగారు. మొదటగా మహిళలు ఎమ్మెల్యే గారికి బొట్టుపెట్టిహారతి ఇచ్చి బోనాలతో ఆహ్వానించడం జరిగింది.చేవెళ్ల నియోజకవర్గం మహిళలకు స్వయం సహాయక ఉపాది సంఘాలకు వి ఎల్ ఆర్ ద్వారా పంపిణీ నాలుగు కోట్ల 96 లక్షల రూపాయలను బ్యాంకు రుణాల 41 కోట్ల 10 లక్షల రూపాయలను మహిళా డ్వాక్రా సంఘాలకు ఎమ్మెల్యే గారు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ స్వయం ఉ పాధి కోసం డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందన్నారు. మహిళా బాగుంటే ఆ కుటుంబం కూడా బాగు




పడుతుందన్నారు. ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా శక్తి సాధ్యమవుతుంది అనంతరం ఇందిరమ్మ డ్వాక్రా మహిళామణులకు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, డ్వాక్రా సంఘాల మహిళామణులు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పడమటి తండా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

## మహేశ్వరం బీజేవైఎం ఉపాధ్యక్షులు కాట్రావత్ వినోద్ రాథోడ్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో... బీజేవైఎం మహేశ్వరం ఉపాధ్యక్షులు కాట్రావత్. వినోద్ రాథోడ్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి.. గ్రామంలో ఉన్న పెద్దలు భారీ సంఖ్యలో తరలి రావడం జరిగింది. వైద్యులు ప్రతి ఒక్కరిని సమస్యలు అడిగి తెలుసుకోవడం మరియు ఉచిత వైద్య శిబిరంతో పాటు రక్తం దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు ముందుకొచ్చి రక్తదానాన్ని ఇచ్చి.. ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రతి ఒక్కరికి వైద్యం నిర్వహించినట్లుగా బీజేవైఎం మహేశ్వరం ఉపాధ్యక్షులు కాట్రావత్ వినోద్ రాథోడ్ తెలియజేశారు.. అనంతరం కాట్రవద్ వినోద్ రాథోడ్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు చంద్రశేఖర్, శశికాంత్, నరేష్, ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ.. లో ఉన్న పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది పి. తావు, కే కృష్ణ పి సురేష్ పి భాస్కర్ ఎన్. రాజు పి రవి ఏ కృష్ణ కే మోహన్ కె. హరిచంద్ర వి శ్రీను తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు బీజేవైఎం మహేశ్వరం





మండల్ ఉపాధ్యక్షులు కాట్రవత్. వినోద్ రాథోడ్ ప్రతి ఒక్కరికి మరియు ఆర్కాన్ ఆస్పత్రి యజమానానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# లబ్దిదారులకు గృహ మంజూరు పత్రాల పంపిణీ



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని 144 మంది ఇందిరమ్మ లబ్దిదారులకు గురువారం గృహ మంజూరు పత్రాలను కమిషనర్ మనోహర్గౌడ్ పంపిణీ చేసారు. స్థానిక గుడేటి రెడ్డి కాపు సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రోసిడింగ్ పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్పర్శన్ గంద్ర రమాదేవి, మేనేజర్ వెంకటి, ఎఇ తిరుమల, వార్డు అధికారులు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

# సానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య రక్షణ కిట్లు పంపిణీ

**కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి**



**నేటి సాక్షి, ఉప్పల్ జులై 17 :** ఉప్పల్ డివిజన్లో జిహెచ్ఎంసి సానిటేషన్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి రక్షణ కిట్టు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులను నియంత్రణకు చేసే సేవలు మరువలేనివని రక్షణ కిట్లు రెగ్యులర్గా వినియోగించుకొని విధులు నిర్వహించేటప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. డివిజన్లో ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా పనులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ చందన , డివిజన్ అధ్యక్షుడు బాకారంలక్ష్మణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, అలుగుల అనిల్. అల్వాల్ భాస్కర్, విజయ్, బొడిగె మల్లేష్, మోహన్, ఇతరులు పాల్గొన్నారు.

# చెత్త రాహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

**మున్సిపల్ ఇంజనీర్ చిట్యాల శ్రీనివాస్**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుదామని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్ ప్రజలను కోరారు.గురువారం కోరుట్ల మున్సిపల్ లోని 16 వార్డులో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తడి పొడి చెత్తను వేరుచేసి వార్డులోకి వచ్చే చెత్త బండికి ఇవ్వాలని కోరారు. చెత్తను రోడ్లపై మురికి కాల్వలలో వేయకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా తడి పొడి చెత్తను వేరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్ పి పావని, బలిజ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మాలలకు తీవ్ర అన్యాయం

**జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు**



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 17 :** ఎస్సీ వర్గీకరణలో అనుసరించిన రోస్టర్ విధానంతో ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గ్యాంగ్ హనుమంతు తెలంగాణ ప్రభుత్వం పై మండిపడ్డారు. విశ్వవిద్యాలయంలో భర్తీ చేసిన 35 అధ్యాపకుల పోస్టుల్లో మాలలకు ఒక్కటి దక్కలేదు 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల్లో ఒకటి దక్కింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని వెనకేస్తూ మాలల గొంతు కోశారు వర్గీకరణ విధానంలో మార్పులు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అదేవిధంగా పోస్టులు 50 ఉంటే రెడ్డిలకు 5 వస్తే మాలలకు రెండు మాత్రమే ఒకటి లేడీస్ ఒకటి జెంట్స్ కు వస్తున్నాయి కాబట్టి ఈ రోస్టర్ విధానాన్ని మార్చకుంటే వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలోని మాలలు ఏకమై తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

# అపార్ పుట్టిన తేది సమస్యలను పరిష్కరించాలి

**టి.వై.ఎం.ఎస్.ఈ.యు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్**



**నేటిసాక్షి, రాయికల్ :** అపార్ ఐడి ల జనరేషన్ నేపథ్యంలో విద్యార్థుల పేర్లు, పుట్టిన తేదిల మార్పులు, చేర్పులకు ప్రభుత్వం అనుమతించడంతో కొన్ని అప్డేడ్ కావడం లేదని టి.వై.ఎం.ఎస్.ఈ.యు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ గురువారం సిఎం కు వినతిపత్రం పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల అభీష్టం మేరకు అడ్మిషన్ రిజిష్టర్ లో, యూడైస్ లో అవసరమైన పదవ తరగతి, అన్ని తరగతుల విద్యార్థుల పుట్టిన తేదీల పేర్లు మార్పులు చేసి అట్టి వివరాల అప్ డేట్ కై సంబంధించిన రికార్డుల ధృవీకరణ పత్రాలు సంబంధింత మండల, జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా యస్.యస్.సి బోర్డు హైదరాబాద్ కు పంపించారని , అందులో కొందరివి అప్ డేట్ కావడం, మరి కొందరివి కాకపోవడంతో పదవ తరగతి పాసైన విద్యార్థుల ఆన్ లైన్ మెమో లో పాత పుట్టిన తేది లు రావడంతో వారు ఇంటర్ తదితర పై చదువుల అడ్మిషన్ లో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ విషయమై మా సంఘ పక్షాన గత జూన్ ఒకటి, రెండున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి మేయిల్ ద్వారా వినతి సమర్పించినప్పటికిని ప్రస్తుతం వరకు ఎలాంటి పురోగతి లేకపోవడంతో ముఖ్యమంత్రి కి, అట్టి కాపీలను మరొక సారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖకు మేయిల్ , రిజిష్టర్ పోస్ట్ ద్వారా వినతిపత్రం పంపినట్లు తెలిపారు. విద్యార్థులకు తక్షణ న్యాయం చేయాలని టి.వై.ఎం.ఎస్.ఈ. యు రాష్ట్ర శాఖ పక్షాన కోరినట్లు రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 17 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో గురువారం ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర స్థానిక పీహెచ్ సి లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు వెంకట్రాములు,టీకే బుచ్చన్న,సీలబీసు చెన్నప్ప, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి టిసి శ్రీనివాస్,ఆంజనేయులు, శ్రీనివాసులు,నరసింహ, నరేష్, నరేందర్, భాస్కర్, వెంకటేష్, రఘు, యాదయ్య , ఉషన్న, రంజిత్, నాగరాజు,ప్రవీణ్, వెంకటేష్, వీరేష్ , వినోద్,గణేష్ మరియు ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు కుట్టు మిషన్ల పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 17 :** నారాయణపేట పట్టణం ఎస్ ఆర్ గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మంజూరు అయిన కుట్టు మిషన్లను తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ గారితో కలిసి ముస్లిం మహిళలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని అభినందన గార్డెన్లో ఇంద్ర మహిళా శక్తి సంబరాల్లో భాగంగా తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, ఎమ్మెల్యే పర్నికా రెడ్డిలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల్లో ఆటో దొంగని పట్టుకున్న పోలీసులు

**నేటి సాక్షి రిపోర్టర్ శంకరపల్లి న్యూస్ :** ఇటీవల శంకరపల్లి లో జరిగిన ఒక ఆటో దొంగతనం కేసును శంకరపల్లి పోలీసులు 3 రోజులలో పట్టుకున్నారు నేరస్తుడి వివరాలు : దుర్గం చెరువు రాజేంద్రప్రసాద్ వయసు:25 సంవత్సరాలు నవాబుపేట మండలం కద్చర్ల గ్రామ నివాసి.మద్యానికి బానిస అయి జల్సాల కోసం ఈ వ్యక్తి 2014 నుండి ఇప్పటిదాకా 14 సార్లు వికారాబాద్, మార్పల్లి, మోమిణపేట, చేనుగోముల్, సదాశివాపేట, పరిగి మొదలైన పోలీస్ స్టేషన్ పరిధిలలో ఆటో దొంగతనాలు చేసినాడు మరియు పలు మార్లు జైలు శిక్ష కూడా అనుభవించాడు. అయితే చివరగా సదాశివాపేట పోలీస్ స్టేషన్ కేసులో జైలు శిక్ష అనుభవించి 10 రోజుల క్రితమే విడుదల అయినాడు.ఈ క్రమంలోనే 14.07.2025 న పతేపూర్ గ్రామంలో ఒక ఇంటి ముందు పార్కింగ్ చేసిన ఆటో ని రాత్రి సమయంలో దొంగిలించి దాని పైన వేరొక పట్టణాలో పసింజర్ ని కిరాయి కి తీపుతూ అలా వచ్చిన డబ్బులను జల్సాలకు మద్యం సేవించటానికి ఖర్చు చేసాడు.ఈ రోజు మధ్యాహ్నం శంకరపల్లి పోలీసులు వెంకిపల్లి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు ఆటో లో పారిపోతుండగా పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టుకి తరలిచటం జరిగింది అయితే సైడ్ లాక్ వేయని ఆటోలని మాత్రమే టార్గెట్ గా చేసి దొంగతనాలు చేయటం జరిగింది 3 రోజులలోపే ఈ కేసుని పట్టుకుని ఉత్తమ ప్రతిభ కన పర్చిన ఎస్సై శ్రీసైలం, కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు నాగ భూషణం ని సిఐ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందిచ్చారు

# ఓటు కోసం మాట అధికారంలో వచ్చాక మౌనం?

- **పెన్షన్ 6000లకు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం.**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కొంగరకలాన్‌లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు నెలకు రూ.6000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఆ హామీ అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్పి ఆర్డి రాష్ట్ర అధ్యక్షులు కురువునేల్లి వెంకట్. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ పెన్షన్ పెంపు మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం అంటూ హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా పరిపాలనాధికారి కి వినతిపత్రం అందజేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే డిసెంబర్ 2023 నుంచే పెన్షన్ రూ.6000 ఇస్తామన్నారు. కానీ ఇప్పటి వరకు అమలు చేయలేదు. రాష్ట్రంలో 24.85 లక్షల మంది చేయూత దరఖాస్తులు చేశారు. ప్రభుత్వం డబ్బు ల్లేవంటూ పెండింగ్ పెన్షన్లను మంజూరు చేయడం లేదు. అదే సమయంలో పథకాల ప్రచారానికి కోట్లు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. వికలాంగుల కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలని, మూసి వేసిన టీసీపీసీ కేంద్రాలను మళ్లీ ప్రారంభించా లని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో లాగే స్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు.సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల కారణంగా అనేక మంది వికలాంగులవుతున్నారని, పట్ల ప్రభుత్వం బాధ్యతతో. వ్యవహరించాలన్నారు. 2016 ఆర్ పి డి చట్టం ప్రకారం ఇందిరమ్మ ఇండ్లలో 25 శాతం అదనపు వాటా ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు వికలాంగుల చట్టాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షులు అశాన్న భుజంగారెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, బుస్సు పాండు, మదునాల యాదయ్య, కసాల యాదయ్య, ప్రభాకర్, రజినిరాణి, యాదమ్మ, మహేష్ గౌడ్, ప్రశాంత్, భాస్కర్, నెహ్రూ, దప్పు రాజు, దశరథ, పూర్ణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు. జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇంచార్జిగా మార్ల ఆంజనేయులు సమన్వయం వహించారు.

# ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక సమన్వయ సమావేశం




**నేటి సాక్షి, ఉప్పల్ జూలై 17 :** ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఉప్పల్ సర్కిల్‌లోని అన్ని హెచ్ ఓ డి లు వివిధ విభాగాల అధికారులతో వర్షాకాల అత్యవసర పరిస్థితి బోనాలు సంసిద్ధతపై సమన్వయ సమావేశం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు ఏడవ డివిజన్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఎనిమిదవ డివిజన్ కక్కిరేణి చేతన హరీష్ 9వ డివిజన్ బండారు శ్రీవాణి వెంకట్రావు పదవ డివిజన్ ఎం రజిత పరమేశ్వర్ రెడ్డి జిహెచ్ఎంసి ఇతర విభాగాల అధికారులు జి రాజు డిప్యూటీ కమిషనర్, వి హరిలాల్ ఈ ఈ శ్రీ కృష్ణమూర్తి ఏసిపి చందన డిప్యూటీ ఈ ఈ ఎస్ డబ్ల్యూ ఎం జి నాగరాజు సిఐ ట్రాఫిక్ ఎస్ పద్మయ్య ఎండి అన్వర్ ఏడిఈ టిజిఎస్ పిడిసిఎల్ సైనిక్పురి కే రవీందర్ ఏడి ఈ టీజీఎస్పీడీసీఎల్ ఉప్పల్ రజనీకాంత్ రెడ్డి డి జి ఎం హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి టి శ్రీవాణి ఏఈ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ సమావేశానికి హాజరయ్యారు వివిధ అంశాలపై చర్చలు జరిగాయి వాటి పరిష్కారం కోసం సంబంధిత విభాగాలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, వార్డ్ - 7, చిల్కానగర్ చేతన కక్కిరేణి, వార్డ్ - 8హబ్సిగూడ బండారు శ్రీవాణి, వార్డ్ - 9, రామంతపూర్ ఎం. రజిత పరమేశ్వర్ రెడ్డి, వార్డ్ - 10, ఉప్పల్ అధికారులుజి. రాజు, డిప్యూటీ కమిషనర్, వి హరిలాల్ ఈ ఈ ఎస్ పద్మయ్య ఎస్ ఎఫ్ ఓ హైడ్రా ఎండి అన్వర్ ఎ డి ఇ ఎస్ పి డి సి ఎల్ సైనిక్పురి కె రవీందర్ పిడిసిఎల్ ఉప్పల్ రజనీకాంత్ రెడ్డి డిజిఎంఎస్ ఎస్ బి టి శ్రీవారి ఏఈ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం



**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రపంచ దేశాలకే భారత రాజ్యాంగం ఆదర్శంగా నేడు నిలుస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం తెలుగు పుస్తక ప్రతిని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడతూ, ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తుయని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు ఇప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా వున్నదని, రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రతి ఒక్కరూ చదవి, అవగాహన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి శంకర్ రెడ్డి,దాస్య నాయక్, బాలోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

- **ఒక మార్పు అభివృద్ధికి మలుపు**
- **మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. పలు వార్డులలో తడి చెత్త, పొడి చెత్త, హానికార చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని చెప్పారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేపించారు. రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, జవాన్లు మరియు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

- ప్రభుత్వ కళాశాలలో సదుపాయాలు భేష్
- ఇంటర్ బోర్డ్ జెసి భీమ్ సింగ్, డిఐఈఓ దస్రు నాయక్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్ మరియు డిఐఈఓ దస్రు నాయక్ లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ, వారికి విలువైన సూచనలు మరియు సిబ్బందికి మార్గదర్శకత్వం ఇచ్చారు. విద్యార్థుల ద్వారా అడ్మిషన్లను మెరుగుపరుచుకోవాలని డ్రాప్ అవుట్లపై కూడా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. విద్యాశాఖ కమిషనర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తి సౌకర్యాలను కల్పిస్తూ, వాటికి అవసరమైన నిధులను గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున విడుదల చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, ఉపాధ్యాయులు బోధించే విద్యను శ్రద్ధగా విని ఉన్నత విద్య ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాదని, ఉచిత పాఠ్య పుస్తకాలను కూడా పంపిణీ చేసిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ వాల ఆన్లైన్ క్లాసులను ఉచితంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేసిందని ఆయన తెలిపారు. అలాగే సుదీర్ఘ అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, అన్ని గ్రూపులకు అధ్యాపకులను రిక్రూట్మెంట్ పూర్తిగా జరిగిందని, అధ్యాపకులు చేస్తున్న కృషికి ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల చివరి వరకు అడ్మిషన్ల సంఖ్య పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, అధ్యాపకులు అజ్మీర్ రెడ్డి, జ్యోత్స్న, కృష్ణకుమారి, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, అరిస్టాటిల్, మధు, నాగరాజు, వరలక్ష్మి, సల్మా, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మరిన్ని మౌలిక సదుపాయాలకు కృషి చేస్తాం

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్. మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.



**నేటి సాక్షి ప్రతినిధి శంకర్పల్లి న్యూస్ :** హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న శంకర్ పల్లి మండలంలో మౌలిక సదు-పాయాలు కల్పించేందుకు ఎన్ని నిధులైన అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య లు అన్నారు. గురువారం మండలంలోని దొం తాన్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే 10 లక్షలతో నిర్మించనున్న యూత్ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు శంకర్ పల్లి మండలంలో చేపడతామని చెప్పారు. గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ నిర్మించిన ఎస్వీఎంసీ హాస్టల్ భవనాన్ని వారు ప్రారంభించారు. అనంతరం అనంతరం ఆయా పరిసరాల్లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి వెంకట్ రెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ ఉదయ మోహన్ రెడ్డి, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. జనార్దన్ రెడ్డి, శంకర్ పల్లి మాజీ సర్పంచ్ ఎస్ ప్రవీణ్ కుమార్, గోపులారం దొంతంపల్లి మాజీ సర్పంచ్ లు పొడవు శ్రీనివాస్, అశ్విని సుధాకర్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్ యాదవ్, నాయకులు చేకూర్త గోపాల్ రెడ్డి, సామయ్య, ఎంపీడీవో. వెంకయ్య గౌడ్, ఏపీఓ. నాగభూషణం నాయకులు పాల్గొన్నారు.

# జులై 19న తిరుపతి జిల్లా లో ముఖ్యమంత్రి పర్యటన

## ఏర్పాట్లపై సమీక్షించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రేణిగుంట, జూలై 17: గౌ. ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జూలై 19 వ తేదీన తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో సీఎం గారి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం (ముందస్తు భద్రత లైజన్ ) భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ శుభం బన్సల్, సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల జూలై 19 న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్ననున్నారని, అనంతరము ప్రజా వేదిక అనంతరం ఐఐటి ఏర్పేడు కార్యక్రమంలో పాల్గొని, తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు అమర ఆసుపత్రి, నారాయణాద్రి ఆస్పత్రి, ఈఎస్ఐ హాస్పిటల్ స్విమ్స్ వైద్య సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని తెలిపారు. అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి పర్యటించు తూకివాకం వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, కపిల్ తీర్థం, పోలీస్ పెరేడ్ గ్రౌండ్, ఐఐటి ఏర్పేడు ప్రదేశాలలో జిల్లా కలెక్టర్, ఎస్పి హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ లు రవి మనోహరాచారి, వెంకట్రావు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ , రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రాధ, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య సంబంధిత జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# చినుకు పడితే కాగజ్ నగర్ కాలనీలా కష్టాలు?

## పాలకుల,అధికారుల నిర్లక్ష్యం



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 17** :1952 లో ఏర్పడిన కాగజ్ నగర్ మున్సిపాలిటీ పాలకుల, అధికారుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేదు దీనికి ప్రధాన కారణం మాస్టర్ ప్లాన్ లేకపోవడమే. సిపిఎం.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ఈ రోజు సిపిఎం.పార్టీ జిల్లా కమిటీ సమావేశం కాగజ్ నగర్ లో జరిగింది ఈ సమావేశానికి సిపిఎం.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రోడ్ల, డ్రైనేజీల నిర్మాణం లేకపోవడం, గుంతలు పడిన రోడ్లకు మరమత్తులు చేయకపోవడం, అక్రమ నిర్మాణాలను అరికట్టకపోవడం, పెరిగిన జనాభాకు అనుగుణంగా రోడ్లు విస్తరణ లేకపోవడం దీనికి ప్రధాన కారణం.కావున ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మాస్టర్ ప్లాన్ అమలు తగు చర్యలు చేపట్టాలి. తక్షణం కాగజ్ నగర్ పట్నంలోని ప్రధాన రహదారి అయినా చెక్ పోస్ట్ నుండి డాడానగర్ వరకు, తెలుగుతల్లి విగ్రహం నుండి ఎమ్మెల్యే కార్యాలయం వరకు, రాజీవ్ చౌక్ నుండి సంజీవయ్య కాలనీ బోర్డు వరకు, అంబేద్కర్ విగ్రహం నుండి శివపూర్ రైల్వే గేట్ వరకు మరమతులు చేపట్టాలని సిపిఎం పార్టీ గా తీర్మానం చేయడం జరిగింది తక్షణమే జిల్లా కలెక్టర్. మాస్టర్ ప్లాన్ అమలు అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరుతున్నాం.. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కుసన.రాజన్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. దుర్గం.దినకర్.కోట.శ్రీనివాస్. జిల్లా కమిటీ సభ్యులు ముంజం.ఆనంద్ కుమార్. రాజేందర్. కార్తీక్ .శ్రీనివాస్. టికానంద్. మలశ్రీ. అశోక్. బక్కన్న ఉన్నారు

# బోనాలపండుగ తీర్మానం

## జులై 24న మరియు 27న జల్ పల్లి గ్రామంలో బోనాలు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని జల్ పల్లి గ్రామంలో కోట మైసమ్మ సమీపంలో గ్రామ పెద్దల సమక్షంలో ఈనెల తేదీ 24 నాడు కట్ట మైసమ్మ బోనాలు తేదీ 27 నాడు గ్రామ బోనాలు జరుపుకోవాలని గ్రామ పెద్దలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆటపాటలతో బోనాలు జరుపుకోవాలని గ్రామ పెద్దలు.విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో. 16 వార్డు మాజీ కౌన్సిలర్ బుడుమల యాదగిరి. మాజీ ఎంపిటిసి దూడల శ్రీనివాస్ గౌడ్. మాజీ ఎంపిటిసి యంజాల జనార్ధన్. మరియు గ్రామ పెద్దలు దూడల కృష్ణ గౌడ్ యంజాల సురేష్. యంజల సుదర్శన్. కే విట్టల్ బాబా. వై.మహేందర్ వై జంగయ్య. ఎస్ సత్తిరెడ్డి. పోలెమోని జంగయ్య. డి శేఖర్ గౌడ్.ఎస్ గోపాల్ రెడ్డి రాపోల్ నరసింహ. జి రాములు. ఆర్ బాలయ్య. వై రామారావు. పి నాగేష్. వై నరసింహ. జె రాజు. వై యాదగిరి. మరియు గ్రామ పెద్దలు చిన్నల్లు పాల్గొన్నారు

# డిప్యూటీ కమిషనర్ ను కలిసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



**నేటి సాక్షి, ఉప్పల్ జూలై 17 :** ఉప్పల్ సర్కిల్ 2 కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ జి రాజు ను ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జట్ట కిషోర్ బాచుపల్లి నిరంజన్ చారి కడిగి శేఖర్ భాస్కర్ శ్రీకాంత్ రామ్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మిక నాయకునిపై దాడి అమానుషం



**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** గల్ఫ్ కార్మిక నాయకునిపై దాడి అమానుషం అని మాజీ నిజామాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల ఉద్యమ నాయకుడు ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి పై బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మరియు అతని అనుచరులు దాడి చేయడం అనేది చాలా దారుణమైన విషయం అని ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న బాల్కొండ నియోజకవర్గంలో 18 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రెసియా వచ్చింది అని అన్నారు. వేల్పూరు గ్రామంలో చౌరస్తా దగ్గర గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులను తీసుకొని వస్తాము మీరు రావలసిందిగా సవాల్ విసురుతున్నాను అని ప్రశాంత్ రెడ్డి గారికి చెప్పడంతో వారి అనుచరుల తోటి గుంపుగా ఇష్టం వచ్చిన రీతిలో దాడి చేయించడం అసభ్య పదజాలంతో దూషించడం అనేది చాలా దారుణమైన విషయం దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. ఇలాంటి దాడులు చేయడం మానుకోవాలని, దాడి చేసిన వారిని గుర్తించి వారందరిపై ఖచ్చితంగా చట్టపరంగా శిక్షించాలని ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి. జూలై 17 :** కాగజ్ నగర్. పట్టణంలో మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ 22లో ఇందిరమ్మ ఇంటికి గురువారం భూమి పూజ చేయడం జరిగింది. ఇంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉంది అని సీఎం. రేవంత్ రెడ్డి సర్కారు అద్భుతమైన పనులు చేస్తున్నారని లబ్ధిదారులు కొనియాడారు. అదే విధంగా నిరుపేదలమైన మాకు ఇల్లు రావడానికి సహకరించిన తాజా మాజీ 22 వ వార్డు కౌన్సిలర్ లావణ్య, శరత్ ముదిరాజులను ఈ సందర్భంగా లబ్ధిదారులు శాలువాతో సత్కరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అత్యున్నత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా స్విమ్స్



## స్విమ్స్ అభివృద్ధికి మల్టీ నేషనల్ కంపెనీలు ముందుకు రావాలి-టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు,తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు స్విమ్స్ ను స్వర్గీయ ఎన్ టి రామారావు ప్రారంభించారని, స్విమ్స్ దేశంలో అత్యుత్తమ వైద్య సేవా సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు చెప్పారు. ఇందుకోసం టీటీడీ అవసరమైన సదుపాయాలు కల్పిస్తుందని, ఏడాదికి రూ.140 కోట్లు అందిస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని చెప్పారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ సిమ్స్ కు 22 కోట్లు విలువ చేసి ఆధ్యాత్మిక వైద్య పరికరాలను విరాళంగా అందజేసింది. అత్యాధునిక ఎం.ఆర్.ఐ, సిటీ స్కానర్ లను టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ తదితరులు ప్రారంభించారు. అనంతరం టీటీడీ చైర్మన్ మీడియాతో మాట్లాడారు. పేదలకు మంచి వైద్యం అందించాలన్న సంకల్పంతో 1993 వ సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్విమ్స్ హాస్పిటల్ ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత సిమ్స్ అభివృద్ధిపై టిటిడి పూర్వపు ఈవో ఐవి సుబ్బారావు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశామని ఆ కమిటీ నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని ఆయన అనుమతితో సిమ్స్ లో అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది నియామకం, అదేవిధంగా అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు, వసతుల కల్పనకు టిటిడి కృషి చేస్తుందని తెలియజేశారు.. ఇప్పటికే స్విమ్స్ అభివృద్ధి కోసం ఏటా 140 కోట్లు అందిస్తున్నామని సిమ్స్ తరఫున అడిగిన ప్రతిదీ సమకూరు స్తున్నామని వివరించారు. పేద ప్రజలకు అతి తక్కువ ధరకే మెరుగైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద మనసుతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 22 కోట్లు విలువ చేసే వైద్య పరికరాలను స్విమ్స్ హాస్పిటల్ కు అందించడం గర్వంగా ఉందన్నారు. ఐఓసీని ఆదర్శంగా తీసుకుని మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీలు స్విమ్స్ అభివృద్ధికి ముందుకు వస్తాయన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వైద్యం కోసం పేద ప్రజలు స్విమ్స్ హాస్పిటల్ కు వస్తున్నారని వారందరికీ ఇక్కడ వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తూ స్విమ్స్ హాస్పిటల్ పేరు ప్రఖ్యాతలను మరింత పెంచుతున్నారని కొనియాడారు. టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు అధ్యక్షతన పాలకమండలలో స్విమ్స్ హాస్పిటల్ భివృద్ధిపై చర్చించి మరిన్ని నిధులు తీసుకు రావడానికి కృషి చేస్తామన్నారు... ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ బి ఆర్ నాయుడు ను, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి కుమార్ ను ఇతర వైద్యులను ఐఓసిఎల్ మార్కెటింగ్ హెడ్ సతీష్ సన్మానించారు. అదేవిధంగా స్విమ్స్ డైరెక్టర్ స్విమ్స్ నుంచి ఐఓసీ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ ఆర్) ముకేష్ రాజన్, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, నరసింహులు ఐఓసీఎల్ ప్రతినిధులు దత్తాత్రేయ, బద్రినాథ్, ఇతర ప్రముఖులు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# నేడు రేషన్ కార్డుల పంపిణీ

## హాజరుకానున్న మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**నేటిసాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** నేడు శుక్రవారం రోజున గన్నేరువరం మండల కేంద్రంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ సాయంత్రం మూడు గంటలకు మండలంలోని అన్ని గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతులమీదుగా పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ సానుభూతిపరులు పాల్గొనవలసిందిగా కోరారు.

# త్రీడీ ప్రింటింగ్ ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్టు పై అవగాహన




**నేటి సాక్షి,నారాయణపేట, జులై 17, ( ఇమామ్ సాబ్ ) :** పిఎంసి జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో రెండు రోజుల ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా సైన్స్ టీచర్లకు త్రీడీ ప్రింటింగ్ ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్టులపై అవగాహన కల్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే నాగరత్నమ్మ మేడం గారు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ యొక్క సైన్స్ అండ్ టెక్నాలజీ గవర్నమెంట్ స్కూల్లో చదివే పేద విద్యార్థులకు ఒక సువర్ణ అవకాశమని పేద విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ పై అవగాహన కలుగుతుందని చెప్పడం జరిగింది ఏ ప్రైవేట్ స్కూల్లో లేనివిధంగా అటల్ టింకర్ ల్యాబ్ మన గవర్నమెంట్ స్కూల్లో ఉండడం చాలా మంచి శుభ పరిణామం అని చెప్పడం జరిగింది..

# సీఎం సహాయ నిధి పేదోడికి అండ

## లబ్ది దారునుకి సీఎంర్ఫ్ చెక్కు అందజేత



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామ నికి చెందిన దప్పు భాగ్యమ్మ భర్త లేట్ జంగయ్య సీఎం రిలీఫ్ పండ్, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైనా చెక్కును ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏ. రాజేందర్,మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్ కడల భాస్కర్ సీనియర్ నాయకులు కే. జె. ప్రసాద్ పాల్గొన్నారు..

# పెరిగిన బండ్లమ్మ ఆలయ హుండీ ఆదాయము



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పిట్టలవానిపాలెం) జూలై17 :** పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో గల శ్రీ బగళాముఖీ అమ్మవారి ఆలయంలో గల 5 హుండీలను ఈరోజు దేవాదాయ శాఖ రెవెన్యూ పోలీస్ అధికారులు, ఆలయ పూజారులుభక్త బృందముల సమక్షంలో ఉదయం 11 గంటలకు లెక్కింపు ప్రారంభం చేయగా 5 హుండీలలో కలిపి మొత్తం 6,09,886 రూపాయల ఆదాయం లభించినట్లుగా ఈవో తెలియజేశారు ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ నుండి బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ సి ఎం గోపి చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం శివకుమార్ హెడ్ కానిస్టేబుల్ శివశంకరరావు శ్రీనివాసరావులు హెచ్డిఎఫ్సి బ్యాంకు పొన్నూరు మేనేజర్ నాగరాజు ఆధ్వర్యంలో వారి సిబ్బంది మరియు రేపల్లె చందోలు భవనం వారి పాలెం గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫారెస్ట్ అధికారులపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 17 :** చింతలమానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన దగే సురేష్ అనే సామాన్య రైతు దిందా గ్రామంలో ఇల్లు కట్టు కుంటు ఉండగా అటవీ అధికారులు నోటీసులు ఇచ్చి ఇల్లు కట్టవద్దు అని బెదిరించి వెళ్ళడం జరిగింది ఇవాళ పని నిమిత్తం దగె సురేష్ మరియు అతని భార్య చింతలమానేపల్లి వెళుతుండగా మార్గమధ్యంలో అడవిలో ఫారేస్ట్ అధికారులు వారిని అడ్డగించి,దగే సురేష్ భార్యలు నడి అడవిలో వదిలిపెట్టి సురేష్. నూ తమతో బలవంతంగా తీసుకోని వెళ్లడం జరిగింది,, సురేష్ ను ఫారేస్ట్ అధికారులు రహస్య ప్రాంతానికి తీసుకు వెళ్ళడం జరిగింది, ఈ ఘటనపై స్పందించిన కోనేరు కోనప్ప.ఫారేస్ట్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య రైతులపై ఇంత దౌర్జన్యం చేయడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ ఘటనపై వేంటనే జిల్లా ఇన్చార్జి మంత్రి. అటవీ శాఖ మంత్రి. స్పందించి అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా ప్రజలను హింసించడం వలన ప్రజలు తిరుగుబాటు చేసేలా చేయవద్దు అని రెండు చేతులు జోడించి నమస్కారం చేస్తున్నామని కోనప్ప.



తెలిపారు.దగె సురేష్ ను జీపులో ఎక్కించి కొట్టడం కూడా జరింగింది అని ఇది ఎక్కడి. న్యాయమని మండిపడ్డారు

# బిఆర్ఎస్ కార్యాలయమా..ప్రభుత్వ కార్యాలయమా!

- తుక్కుగూడ మున్సిపాలిటీలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కటౌట్స్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కూడిన కటౌటు చూసి ప్రజలు ఇది బిఆర్ఎస్ కార్యాలయము లేదంటే.. ప్రభుత్వ కార్యాలయమా. కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కటౌట్ ని తుక్కుగూడ మున్సిపాలిటీ ఎదురుగా పెట్టడం పట్ల ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే అధికారంలో ఉన్న ఏ ఒక్క నాయకులది ఫోటోలు వేయకుండా బిఆర్ఎస్ పార్టీకి సొంతం అయినట్టుగా కటౌట్లు దర్శనం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది



తుక్కుగూడ మున్సిపాలిటీ ఆఫీస్ ఎదుట బిఆర్ఎస్ పార్టీ కటౌట్ చూసి ప్రజలు ఖండిస్తున్నారు

# బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి

## సబితా ఇంద్రారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో జరిగిన ఆషాడమాసం అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల కష్టాలను తలచుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ,ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చలేదు. ప్రజల్ని మోసం చేయడం కొనసాగిస్తోంది. మరోవైపు వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షం కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని" వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మిని గిరేష్, మున్నా మామ, వంగేటి అశ్విన్ రెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్, మోర కృష్ణ మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి నలుమూలల నుంచి తరలివచ్చిన తదితరులు పాల్గొన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
18 జూలై 2025


# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ**



**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల జిల్లా) జూలై 17 :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. బాపట్ల పట్టణములోని ఎన్జీవో హెూం నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎం బీ బీ ఎస్ చదవకుండా ప్రాక్టీస్ చేస్తున్నటువంటి వారికి (ఆర్.ఎం.పి) ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ ఆర్ ఎం పీలు కేవలం ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని, ఇంజక్షన్లు చేయరాదని ,సెలైన్లు ఎక్కించరాదని, ఇతర వైద్యము చేయరాదని, గ్రామంలో అనేక ఆరోగ్య సమస్యలతో వారి వద్దకు వచ్చిన వారికి కేవలం ప్రధమ చికిత్స మాత్రమే చేసి వారి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం పంపించాలని ,తమ పరిధిని అతిక్రమించి వైద్యం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ ,బాపట్ల జిల్లా పరిధిలోని ఆర్ ఎం పీలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహెూత్సవాన్ని జయప్రదం చేయండి

**రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపు**



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల జిల్లా) జూలై 17 :** రాష్ట్ర స్థాయి జనరల్ బాడి మీటింగ్ మరియు నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహెూత్సవాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. ఈ నెల 20 వ తేదీన అనగా వచ్చే ఆదివారం అనంతపురం జిల్లా అనంతపురం పట్టణం లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ప్రతిష్టాత్మకంగా జరగబోవు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొదటి జనరల్ బాడి మీటింగ్ మరియు నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకార మహెూత్సవానికి జనరల్ బాడి సభ్యులతో పాటు మాజీ సైనికులందరూ తరలి రావాలి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నామినేటెడ్ పోస్టుల ప్రమాణ స్వీకారం తో పాటు, మాజీ సైనికుల సంక్షేమం కోసం భవిష్యత్తు ప్రణాళికపై చర్చలు జరిపి, కార్యాచరణ ప్రకటన ఉంటుంది అని తెలియ జేశారు. మాజీ సైనికుల కు ల్యాండ్ ఆలోట్ మెంట్ విషయమై రిటైర్మెంట్ తర్వాత మూడు సంవత్సరాల లోపులోనే అప్లై చేసుకునే విధానానికి స్వస్తి పలకాలని, మాజీ సైనికుడు తన జీవిత కాలంలో ఎప్పుడైనా ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి వెసులుబాటు కల్పించాలి అని రాష్ట్ర కమిటి, ప్రభుత్వ పెద్దలు అయినటువంటి ముఖ్యమంత్రి గారికి, ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి మరియు సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ గారికి పంపిన లెటర్ కు మద్దతుగా ప్రతి అసోసియేషన్ నుండి లెటర్ లు రాష్ట్ర కమిటీకి అందించాలి అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయి సమావేశం కొరకు పగడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్న అనంతపురం జిల్లా మాజీ సైనిక అసోసియేషన్ సభ్యులకు అందరూ సహకరించి, ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు మరియు షేక్ కరిముల్లా లు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రతి ఇంటికి చేరువేయడమే ప్రభుత్వ లక్ష్యం

- **సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల) జూలై 17 :** అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బాపట్ల పట్టణంలోని 31వ వార్డు నరాలశెట్టివారి పాలెం లో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,వార్డు ప్రెసిడెంట్ అనీఫ్, మాజీ కౌన్సిలర్ యక్కలదీవి నాగరాజు,యూనిట్ ఇన్ ఛార్జ్ బుర్లె రామ సుబ్బారావు , బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనిల్ కుటుంబానికి అండగా ఉంటాం

- **అనిల్ ను చంపిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి**
- **రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**




**నేటి సాక్షి (భూమయ్య మెదక్ జిల్లా కొల్చారం :** కొల్చారం మండలం వరిగుంతం సబ్ స్టేషన్ సమీపంలో గత సోమవారం రాత్రి దారుణ హత్యకు గురైన కాంగ్రెస్ యువ నాయకుడు మరెల్లి అనిల్ కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. అతని తండ్రి అనంతయ్య, తల్లి ఏసమ్మ, మృతుని భార్య శిరీష, సోదరుడు నవీన్ లతో మాట్లాడి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, మెదక్ డిఎస్పీలతో మాట్లాడారు.

అనిల్ ను చంపిన వ్యక్తులకు కఠినంగా శిక్షపడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దర్యాప్తును వేగవంతం చేసి నింతులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్సై మొహమ్మద్ గౌస్, డిబిఎస్ జిల్లా అధ్యక్షుడు శంకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ సుమలత బాబు, మండలంలోని వివిధ గ్రామాల చిన్న దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మధుసూదన రెడ్డి జన్మదిన వేడుకలు

**గాదె యువసేన ఆధ్వర్యంలో ..**



**నేటి సాక్షి ప్రతినిధి,బాపట్ల జిల్లా (పిట్టలవానిపాలెం) జూలై17 :** బాపట్ల నియోజకవర్గం, పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో వైయస్ఆర్ ఐలాండ్ సెంటర్ నందు రాష్ట్ర కార్యదర్శి మరియు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన రెడ్డి జన్మదిన వేడుకలు గాదె యువసేన మరియు అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్, మాజీ జడ్పీటీసీ మరుప్రోలు శివారెడ్డి, కుంచల వీరరాఘవరెడ్డి,దేగల రవి రెడ్డి,అలవల అశోక్ రెడ్డి, పులుగు గోపిరెడ్డి,గోవతోటి అజయ్,దోమ శ్రీనివాసు రెడ్డి, చేబ్రోలు రవికుమార్,దేగల దుర్గారెడ్డి, పులి దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



**నేటిసాక్షి. కొడిమ్యాల జూలై :17** గురువారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో పలు ప్రభుత్వ కార్యక్రమాలపై అడిషనల్ కలెక్టర్ లతా గ్రామపంచాయతీ లోగల ప్రభుత్వ కార్యక్రమాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను, హెల్త్ సబ్ సెంటర్ ను,అంగన్వాడి సెంటర్ ను, ప్రభుత్వ పాఠశాలని గ్రామంలో జరుగుతున్న వర్షాకాల సానిటేషన్ పనులను పరిశీలించి అదేవిధంగా సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి లతా, ఎంపీడీవో స్వరూప, తాహసిల్దార్ కిరణ్ కుమార్, ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్వహణ అధికారి ఎంపీడీవో. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంలో బాపట్లకు అగ్రస్థానం

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ వెల్లడి**



**నేటి సాక్షి ప్రతినిధి,( బాపట్ల జిల్లా)జూలై17 :** పారిశుద్ధ్య కార్యక్రమాలలో బాపట్ల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందు వరుసలో నిలిచిందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్యంపై ప్రణాళిక మరియు కార్యాచరణ SASAA నివేదికలో బాపట్ల 79 శాతం సాధించిందని ముఖ్య కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, "ఇది బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం, సిబ్బంది, ప్రజల సమష్టి కృషి ఫలితం. గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ స్థాయికి వచ్చాం" అని తెలిపారు. అధికారులను అభినందించిన కలెక్టర్, "ఇప్పటి నుంచి పారిశుద్ధ్యంపై మరింత దృష్టి పెట్టాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. సాధించిన స్థాయిని నిలబెట్టుకుని, ఇంకో మెట్టు పైకి వెళ్లాలి" అని సూచించారు. జిల్లాలో నూరు శాతం స్వచ్ఛ బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కోరారు. జిల్లాలో తడి%-%పొడి చెత్తను వేరు చేయడం, చెత్త సేకరణ, మురుగు నీటి నిర్వహణ వంటి అంశాల్లో పురోగతి కనిపిస్తోంది. ఇక పూర్తి స్థాయిలో నూటికి నూరు శాతం స్వచ్ఛత వైపు అధికారులు అడుగులు వేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# రేషన్ బియ్యం పట్టివేత.



**నేటి సాక్షి, కోటపల్లి:** మంచిర్యాల నుండి మహారాష్ట్రకు బొలెరో వాహనంలో అక్రమంగా తల్లుతున్న 33 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు కోటపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు. కోటపల్లి మండలంలోని రాంపూర్ గ్రామం సమీపంలోన జాతీయ రహదారి పైన వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మహారాష్ట్రకు వెళుతున్న వాహనం తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉందని వివరించారు. డ్రైవర్ సంజయ్ ను అదుపులోకి తీసుకొని సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించామని ఎస్ఐ రాజేందర్ పేర్కొన్నారు. సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై వివరించారు. రేషన్ బియ్యం విక్రయించిన మహారాష్ట్రకు అక్రమంగా తరలించిన చర్యలు తప్పని ఎస్ఐ రాజేందర్ హెచ్చరించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలి

### సిఐటియు డిమాండ్!!



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** మున్సిపల్ పారిశుద్ధి కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగాను, అన్నమయ్య జిల్లాలోనూ,చేస్తున్న సమ్మె చాలా న్యాయం అయినదని, సంపూర్ణంగా జరుగుతుందని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకోని , కార్మిక సంఘ నాయకులను చర్చలకు పిలిచి, వారి సమస్యలు పరిష్కరించి, సమ్మె విరమింపజేయాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. మున్సిపల్కార్మికులను ఆప్కాస్లో కొనసాగించాలి లేదా పర్మినెంట్ చేయాలి. ఇంజినీరింగ్ కార్మికులకు 36 జీ ఓ ప్రకారంవేతనాలు 26 వేలు ఇవ్వాలి పారిశుధ్య వాహన డ్రైవర్ల కు 24500 వేతనం పెంచాలి,సంక్షేమ పథకాలు అమలుచేయా లిటైర్ మెంట్ బెనిఫిట్స్ లక్ష రూపాయలివ్వాలి వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలిసమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కోరుతు న్నారని, వారి న్యాయమైన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పి. జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఒక్కరోజులోనే కేసు ఛేదించిన పోలీసులు



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జులై 17:** నల్లబెల్లి మండలకేంద్రంలోని తిరుమల వైన్స్ లో 14వ తేది సోమవారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. ఈ కేసును పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకుని ఒక్కరోజులోనే దొంగలను అరెస్ట్ చేసి డబ్బులు రికవరీ చేశారు. ఎస్సై వి. గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తు లు డబ్బులు దొంగలించారని నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో వైన్స్ యజమాని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. రంగంలోకి దిగిన పోలీసులు గురువారం సాయంత్రం శనిగరం క్రాస్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ప్రశాంత్, సాయి కుమార్ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా బ్రాందీ షాప్ లో వెంటిలేటర్ గుండా లోపలికి ప్రవేశించి 19800రూ దొంగతనం చేసినట్లు తెలిపారు. దొంగలించిన డబ్బులు జప్తు చేసి దొంగలను జ్యుడీషియల్ కస్టడీకి తరలించామని ఎస్సై గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోవర్ధన్ , హెడ్‌కానిస్టేబుల్ సాయిలు, కానిస్టేబుళ్లు ప్రభాకర్, విజయ్ పాల్గొన్నారు.

## ఈనెల 22న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 17** :కాగజ్ నగర్ మండలనకు సంబంధించిన 58 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు కాగజ్ నగర్ ఎమ్మార్వో మధుకర్ తెలిపారు తేదీ 22.07.2025 మంగళవారము రోజు చెక్కుల పంపిణి కార్యక్రమం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు లబ్ధిదారులు సకాలంలో హాజరు కావలన్నారు

## దిశ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 17 :** వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో శాఖల వారీగా సమీక్షించి నిధుల వినియోగం, పథకాల నిర్వహణతో పాటు పెండింగ్ పనులపై నాయకులు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ లతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు.

## వ్యభిచార గృహం పై సీసీఎస్ పోలీసుల దాడి

### పోలీసుల అదుపులో ఇద్దరు మహిళలు, ఇద్దరు యువకులు,

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై రాజు తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరు మహిళలు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం జగిత్యాల పట్టణ పోలీసులకు అప్పగించారు. ఈ దాడిలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ రాజు,కానిస్టేబుల్స్ వినోద్,రమేశ్, కమలాకర్, సాజిద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ అవసరం

- వీరాంజనేయులు-,ప్రజా సంకల్ప వేదిక, రాష్ట్ర మీడియా అండ్ జర్నలిజం వైస్ ప్రెసిడెంట్



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలలోని విద్యపై ప్రభుత్వం చెయ్యవలసింది ప్రచార ఆర్భాటం కాదు, ప్రభుత్వ పాఠశాలలలోని చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడం అలాగే ప్రభుత్వ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ అవసరం అని ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర మీడియా అండ్ జెర్నలిజం వైస్ ప్రెసిడెంట్ జెరిపిటి వీరాంజనేయులు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా తామేదో ప్రభుత్వ పాఠశాలలను ఉద్ధరిస్తున్నట్టు ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడమే తప్పా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి అని అన్నారు. గౌరవ విద్యా శాఖా మంత్రి గారి వ్యాసం ఓ పత్రికలో నేను చదివాను ఆ సారాంశం క్లుప్తంగా...బడులు తెరిచే నాటికి 35,94,774 మందికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందజేసాం. నాణ్యమైన యూనిఫామ్, బ్యాగు, బూట్లు, బెల్టు, పుస్తకాలను అందించాం. తల్లికి వందనం కింద 13 వేల చొప్పున అర్హులైన 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో దాదాపు 10 వేల కోట్లు జమ చేసాం. విద్యా శాఖా మంత్రి గారు చెప్పింది నిజమే అయితే ప్రభుత్వం ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా మరి ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ప్రతీ సంవత్సరం పెరగకుండా ఎందుకు తగ్గుతున్నట్టు...ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఎందుకు దిగజారుతున్నాయి...? గౌరవ మంత్రి గారు వీటి గురించి సమీక్ష గాని ఆలోచన గాని చేసారా..? నేను ఒకటే ఇక్కడ ప్రస్తావిస్తున్నా, విజ్ఞులయిన వారు కాస్త ఆలోచన చెయ్యండి. మన ఆంధ్ర ప్రదేశ్ కి సంబందించి అసర్ ( అన్యువల్ స్టేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) సర్వే గాని, పరఖ్( పెర్ఫార్మెన్స్ అసెస్మెంట్ రివ్యూ అండ్ అనాలసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఆఫ్ హొలిస్టిక్ డెవలప్మెంట్) సర్వే గాని మనం గమనిస్తే క్షేత్ర స్థాయిలో ఫలితాలు ఆసించినంత స్థాయిలో లేవు. మన ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు దారుణంగా ఉన్నాయి. ఏ ప్రభుత్వం అయినా మేము ప్రభుత్వ పాఠశాలల కోసం ఇది చేసాం, అది చేసాం అని చెప్పడం కాదు క్షేత్ర స్థాయిలో పరిశీలించి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలుపెంపొందించేలా ప్రణాళికలు రూపొందించాలి, ప్రభుత్వ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి, ప్రజా ప్రతినిధి కూడా వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోని చదివించేలా కఠిన నిబంధన పెట్టినప్పుడు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు వారి పిల్లల్ని విదేశాలలోను, కార్పోరేట్ పాఠశాలలలోను ఇంగ్లీష్ మీడియం చదువులు చదివిస్తూ రాష్ట్ర ప్రజలు అందరూ కూడా మన మాతృ భాష అయిన తెలుగును గౌరవించాలి, అందరూ తెలూగులోనే మాట్లాడాలి, మేము ప్రభుత్వ పాఠశాలలను, మన మాతృ భాషను గౌరవిస్తూ ఎంతో చేస్తున్నాం అని చిలుక పలుకులు పలికితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు అని ప్రభుత్వాన్ని విమర్శించారు.

## 'కారంచేడు' జ్ఞాపకం కాదు, పోరాట పతాకం

- కారంచేడు నరమేదానికి 40 ఏళ్ళు.
- పి డి ఎస్ యు గంజిపేట రాజు
- బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కారంచెడు మృత దళిత అమరవీ-రులకు గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కృష్ణవేణి చౌక్ వరకు కొవ్వొతులతో ర్యాలీగా వచ్చి నిర్వహించిన సమావేశంలో గంజిపేట రాజు హాజరై మాట్లాడుతూ. జూలై 17-1985 కారంచేడు రక్తసిక్తమై 40 ఏళ్ళు ఆ గ్రామ కమ్మ కులస్తులు మాదిగపల్లెపై విరుచుకుపడి తేళ్ల మోషే,తేళ్ల ముత్తయ్య,తేళ్ల యెహొషువ,దుడ్డు రమేశ్, దుడ్డు వందనం,దుడ్డు అబ్రహాంలను బరిసెలతో, గొడ్డళ్ళతో నరికి చంపి, ముగ్గురు స్త్రీలపై అత్యాచారం చేసి, మరెందరినో గాయపరిచి నేటికి 40 ఏళ్ళు కలచివేసే ఈ ఊచకోతకు చలించి ఆనాడు దళితులే కాక ఎందరో వామపక్షాలవారు, న్యాయవాదుల, విలేఖరులు, కళాకారులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు చీరాల విజయనగర్ కాలనీకి చేరుకొని బాధితులకు సంఘీభావం తెలిపారు. ఊరూరా తిరిగి ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ప్రచారం చేసారు. పాటలు కట్టారు. బాధితులతో గొంతు కలిపి పాడారు. దళితుల ఆర్తనాదం ఆ తర్వాత కోర్టు మెట్లెక్కి ఒక న్యాయపోరాటం రూపు దాల్చింది. ప్రత్యక్ష సాక్షి దుడ్డు ఆలీసమ్మ హత్యకు గురైనా బాధితులు, సాక్షులందరూ భయపడకుండా ధైర్యంగా సాక్ష్యం చెప్పారు. ఆనాడు మొదలైన న్యాయ పోరాటం సెషన్స్ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు చుట్టూ తిరిగి కొంతమంది నేరస్తులకైనా శిక్షలు పడేలా చేసింది. ఆ పోరాట ఫలితంగానే ఎస్.సి., ఎస్.టి. (అత్యాచార నిరోధక) చట్టం,1989 అమల్లోకి వచ్చింది. అన్నిటికీ మించి కులవ్యవస్థ రహిత సమాజం సాధించాలంటే పోరాడి తీరాలనే చైతన్యం మరింత బలం పుంజుకుంది. కుల నిర్మూలన జరగనిదే 'ప్రజాస్వామ్యం' అనే మాటకు భారత సమాజంలో నిండైన అర్థంరాదని గుర్తు చేసింది."మనందరిలోనూ కొత్త ఆలోచనలకు ప్రాణం పోసిన ఆ ఆరుగురు అమరులను గుర్తు చేసుకోవడం కేవలం జ్ఞాపకం కాకూడదు, మన ముందున్న కర్తవ్యానికి మేల్కొలుపుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, ప్రజా, రాజకీయ, ఉపాధ్యాయ,సామాజిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ .1 లో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి రామగుండం -1 ఏరియా అధ్వర్యంలో అర్జీ.1 జిడీకే ఓసి 5 నందు ఓబీ డంప్ పైన "వన మహోత్సవ" కార్యక్రమం ఘంగంగా నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అథితులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఆర్జీ.1 ఏరియా జియం డి.లలిత్ కుమార్. హాజరై పర్యావరణ పతిజ్ఞ చేసి మొక్కలు నాటడం జరిగినది.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా రామగుండం ఏరియా -1 సింగరేణి అధ్వర్యంలో ఈ వర్షాకాలంలోగా మొత్తం 4 లక్షల మొక్కలను నాటలని లక్ష్యం నిర్దేషించి నట్లు తెలిపారు. జిడీకే ఓసి 5 ఓబీ డంప్ పైన 1000 మొక్కలను సామూహికంగా నాటటం జరిగింది. ఈ సంవత్సరం జిడీకే ఓసి 5 నందు ఓబీ డంప్ పైన సుమారు 110 హెక్టార్లలో మొత్తం 1,60,000 మొక్కలను నాటుటకు ఏర్పాట్లు చేయటం జరిగింది. ఇట్టి మొక్కలు నాటడం వలన అధిక ఉష్ణోగ్రతలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని తెలిపారు. రామగుండం ప్రాంతం సింగరేణి, ఎన్.టి.పి .సి, ఆర్.ఎఫ్.సి.ఎల్, సిమెంట్ కార్మాగారం లాంటి పరిశ్రమలతో కూడుకున్నదని, ఆ పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం నుండి రక్షణగా ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని తెలిపారు. గోదావరిఖని నగర అభివృద్ధి కోసం సింగరేణి అనుభందంగా అనేక అభివృద్ధి పనులను చేపట్టామని రానున్న రోజులలో గోదావరిఖని పట్టణాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసామని, రామగుండం ప్రాంతాన్ని పచ్చదనం పెంపొందించే మంచి వాతావరాన్ని ఏర్పడే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా ప్రతి అడుగు పచ్చదనం గా ఎక్కడ లేని విధంగా విరివిగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సింగరేణి సంస్థ చైర్మన్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐ.ఆర్.ఎస్) ప్రత్యేక అభినందనలు తెలిపారు. బయట ప్రాంతాల కన్నా సింగరేణి ఏరియాలలో ఉష్ణోగ్రత తక్కువగా నమోదు అవుతున్నదని ఇందుకు కారణం సింగరేణి ప్రాంతాలలో సింగరేణి ద్వారా విరివిగా మొక్కలను నాటటం వలన వాతావరణంలో వేడి తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామీ, బొంతల రాజేష్, దీటి బాలరాజు, పొలసాని శ్రీనివాస్, పెద్దెల్లి తెజశ్వని నాయకులు ప్రకాష్, కొలిపాక సుజాత, పాతిపెల్లి ఎల్లయ్య మరియు అధికారులు యస్.ఓ.టు జియం ఆంజనేయ ప్రసాద్, సిఎంఒఐ ప్రతినిధి మేల్లెష్, ఎ.ఐ.టి.యుసి నాయకులు మధన మహేష్, ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్, డిజియం ఫారెస్ట్ బానోతు కర్ణ, డి.జిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వర ప్రసాద్, ఏరియా ఇంజనీరు పి.రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, పోనోగోటి శ్రీనివాస్, వేణు, హనుమంత రావు, శ్రావణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
18 జూలై 2025



# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం


- పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి.




**నేటి సాక్షి పాలేరు జూలై -17 :** మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఏ దిశగా దృఢ సంకల్పం తో ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గంతో తల్లికి కొడుకుకి ఉన్న అవినాభావ సంబంధం నాకు ఉందన్నారు. మీ దీవెనలతో 18 నెలల క్రితం ఇక్కడి నుంచి కనివిని ఎరుగని మెజారిటీ తో నన్ను గెలిపించారన్నారు. రావణాసుర పరిపాలన వద్దు అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టా రన్నారు. పేదోడికి భరోసా ఇవ్వడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని, కానీ పేదవాడి పక్షపాతిగా ఈ 18 నెలల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. పేదవాడి పక్షపాతిగా ఎలా నడుచుకుంటున్నమో చెప్పడానికే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు ఆనాటి ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని మంత్రి అన్నారు. రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ప్రారంభించుకున్నామన్నారు. 5 లక్షల 65 వేల కొత్త రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇస్తుందని, 16 లక్షల మంది పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం పదేళ్ళలో 90 వేల ఇండ్లు మంజూరు చేసి, 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిందని, మిగతా 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అంటే సగటున గడిచిన పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం హయంలో ఏడాదికి కేవలం 6 వేల ఇళ్లు మాత్రమే పేదలకు ఇచ్చారన్నారు. ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాబోవు మూడు విడతల్లోనూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ కూడా ఇల్లు రాలేదని ఆభద్రతకు లోను కావొద్దన్నారు. పాలేరు నా ఇల్లు ప్రతీ ఒకరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా పేదవాడు ఐతే చాలు ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలను అందించే బాధ్యత తనదని తెలిపారు. గత ప్రభుత్వం రైతుని రాజు చేస్తామని చెప్పి పదేళ్లలో కేవలం రూ.17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే 20 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ చేసి చూపిందన్నారు. రైతు భరోసా ను ఎకరాకు 10 వేల నుండి 12 వేలకు పెంచి, 9 రోజుల్లోనే 9 వేల కోట్లను రైతు ఖాతాల్లో జమ చేసిందన్నారు. సన్నాలకు మద్దతు ధర తోపాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును రాజు చేసింది. నిరుద్యోగ యువతకు అన్న మాట ప్రకారం 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని, కేవలం రెండేళ్ల లోనే లక్ష ఉద్యోగాలు ఇస్తామని, ఇలా దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు. హాస్టల్ లలో మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచి, పిల్లలకు మంచి ఆహారం అందిస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు మన ప్రభుత్వం పెంచిందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఆర్టీసీ అద్దె బస్సుల బాధ్యత నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇవ్వాలన్నదే మన ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. మహిళా సంఘాల నుంచే ఆడబిడ్డలు ఇందిరమ్మ ఇళ్లు కట్టు కోవడానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గంలోని 4585 మహిళా సంఘాలకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. గత సంవత్సరం మొదలైన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అంచెలంచెలుగా ఎదిగి, ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అద్దె ఆర్టీసీ బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, స్త్రీ టీ, షీ రాక్స్ కేంద్రాలు ఎన్నో ఏర్పాటయి, మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి, ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ 14 జూలై న సీఎం తుంగతుర్తి లో ప్రారంభించారన్నారు. జిల్లాలో 19 వేల 400 పై చిలుకు కొత్త కార్డులు ఇస్తున్నామన్నారు. కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ గురుకులాల్లోనూ పిల్లలకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 56 మంది సభ్యులకు గాను రూ. 44.90 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద 5 గురు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 50 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, , మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవోను వెంటనే రద్దు చేయాలి

- జీవో నెంబర్ 49 పత్రాలను దహనం చేసిన ఆదివాసి నాయకులు.



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 17 :** కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఈరోజు ఆదివాసీ సంఘాల అధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని కోరుతూ బెజ్జుర్ మండల ఎం ఆర్ ఓ. కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రహదారి పైన జీవో నెంబర్ 49 పత్రాలను దహనం చేయడం జరిగింది. అనంతరం ఆదివాసి నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 49 పేరుతో ఆదివాసీల మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొమురం భీం జిల్లాలోని 339 గ్రామాలను అడవి నుండి వెళ్లగొట్టే కుట్ర జరుగుతుంది. కావున ఈ జీవో నెంబర్ 49 వల్ల ఆదివాసీలు సామాజికంగా ఆర్థికంగా సంస్కృతి పరంగా మరియు అన్ని రంగాల పరంగా ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని వారు తెలియజేశారు. ఆదివాసీలు అనేక సమస్యల పైన నిరంతరం ఉద్యమాలు చేస్తూ, పోరాటాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ మాయొక్క సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వాల పంతం ఆదివాసుల అంతం దిశగా వెళ్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవులనే నమ్ముకుని అడవుల్లో జీవిస్తున్న ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టడం కుట్రలో భాగమని తెలియజేశారు. 49 జీవో రద్దు అయ్యేంతవరకు పోరటడుతమని వారు అన్నారు. ఉద్యమాలు తీవ్రతరం కాకుండా ఉండాలంటే వెంటనే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చోరువ తీసుకొని జీవో నెంబర్ 49 ని రద్దు చేసి ఆదివాసులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ అధ్యక్షులు సిడం సక్కారం, కొడప పుల్లయ్య, నైతం సత్తయ్య, మడప శ్రీనిస్, గవుడే గంగారాం, ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు మేకల శ్యామ్ రావు ఎడ్ల మహేష్, ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా యువజన అధ్యక్షులు మెడి సత్తిస్, ఆదివాసీ కొలవర్ సంక్షేమ సంఘం కొమరం భీం జిల్లా సహాయక కార్యదర్శి పోల్క వెంకటేష్, సత్యవన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబాలుకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తాం

- రామగుండం సైబర్ క్రైమ్ స్టేషన్‌లో నల్లబాలును పరామర్శించిన వ్యాల హరీష్ రెడ్డి



**నేటి సాక్షి గోదావరిఖని(రమేష్) :** నల్లబాలుకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తాం. ఈ కేసులను లీగల్‌గా ఎదుర్కొంటాం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల హరీష్ రెడ్డి అన్నారు. రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న నల్లబాలును గురువారం పరామర్శించి, కేసుకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో వ్యాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమ కేసులు నమోదు చేయడం సరైంది కాదని విమర్శించారు. రాజకీయ కక్షపూరిత కారణాలతో పెట్టిన ఈ కేసులు కోర్టులో నిలబడవని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ఇలాంటి కేసులు నమోదు చేయకూడదని, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులను ఉపయోగిస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు అక్రమంగా కేసులు పెడుతోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ఇప్పటికే ఏర్పాటు చేయబడిందని, రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలు, నాయకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి, రాజకీయ కక్షతో కేసులు పెడుతూ వేధింపులకు పాల్పడుతోందని వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు మోసపూరిత వాగ్దానాల తో ప్రజలను మోసం

మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి



**నేటి సాక్షి ప్రతినిధి, (కర్లపాలెం) జూలై17 :** చంద్రబాబు మోసపూరిత వాగ్దానాల తో ప్రజలను మోసం చేస్తున్నారని బాపట్ల వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కోన రఘుపతి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి తలపెట్టిన “బాబు షూరిటీ మోసం గ్యారెంటీ” కార్యక్రమంలో భాగంగా గురువారం కర్లపాలెం మండలం నాగరాజు పాలెం గ్రామ గ్రామాలలో ,బాపట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్సీపి బాపట్ల నియోజకవర్గం సమన్వయ కర్త కోన రఘుపతి నిర్వహించి,పలు గ్రామాలలో రచ్చబండ ప్రోగ్రాం పెట్టీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల చేస్తామని చెప్పి, ప్రజలకు మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తూ, ఆ పథకాలతో ప్రజలకు చేస్తున్న మోసాలు గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు అందించిన నవరత్నాలను గురించి గుర్తు చేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం మోసపూరితంగా చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి కార్యకర్తలు ఇటువంటి వాటిని ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

పోలీసుల అదుపులో 7 గురు జూదరులు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో జగిత్యాల సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 7 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3670 లు, 7 మొబైల్ ఫోన్స్, 7 బైక్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి, పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడిలో సీసీఎస్ ఎస్.ఐ రాజు,కానిస్టేబుల్స్ వినోద్ , రమేశ్ , కమలాకర్, సాజిద్ పాల్గొన్నారు

# మున్సిపల్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మున్సిపాలిటీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ ఆర్జేడి షాహిద్ మసూద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్ధిఖీ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల క్రితం ఉన్న మున్సిపల్ కమిషనర్ 7 గురు డ్రైవర్లను వారి లైసెన్స్, బ్యాచ్ తీసుకొని డ్రైవర్స్ గా అపాయింట్ చేయగా డ్రైవర్లు హైదరాబాద్ నుంచి చెత్త సేకరణ ఆటోలో కూడా తీసుకోవచ్చారు. అప్పటినుండి చెత్త సేకరణ ఆటోలలో డైవర్స్ గా కొనసాగుతున్నారు. కానీ ఇప్పుడు వచ్చిన అధికారులు డ్రైవర్లను మేము చెప్పిన పని చేయాలి లేదంటే పని నుంచి తీసివేస్తామని డ్రైవర్లకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజాయిత్ అలీ. ముక్రం బేగ్ తదితరులు

# కేజీ వీల్స్ కి పట్టిలు అమర్చుకోవాలి




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారం: మండలంలోని అన్ని గ్రామాల ట్రాక్టర్ల యజమానులు బీటి రోడ్డు పై వెళ్లేటప్పుడు కేజీ వీల్స్ కి పట్టీలు అమర్చుకొని వెళ్లాలని అన్నారు. సేఫ్టీ పట్టీలు లేకుండా కేజీ వీల్స్ తో ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వం కోట్ల రూపాయలతో రోడ్డులను నిర్మిస్తే వాటిని కాపాడే బాధ్యత అందరిపై ఉంటుందని అన్నారు. పలు గ్రామాలలో రైతులకు, ట్రాక్టర్ల యజమానులకు అవగాహన కల్పిస్తున్నాం, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రోడ్లపై కేజీ వీల్స్ తో ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం.